నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 29.5°
కనిష్ఠం 7.5°

నిర్మల్

బుధవారం 3, జనవరి 2018 ntnews.com ntnirmal.com పేజీలు : 16

కరెంటు సంబురం

- అన్నదాతకు నూతన సంవత్సర కానుక
- 24 గంటల విద్యుత్తు సరఫరా
- ఆనందంలో రైతులు

9



ఖానాపూర్‌లో తన పంటకు నీరుపెట్టేందుకు స్విచ్ నొక్కి మోటారును ప్రారంభిస్తున్న రైతు తోట బుచ్చిరాజం

దేశంలో ఏ రాష్ట్రంలో అమలుకాని విధంగా మన రాష్ట్రంలో ప్రభుత్వం వ్యవసాయరంగానికి 24 గంటల విద్యుత్తు సరఫరాను ప్రారంభించింది. దీంతో జిల్లాలోని రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. జిల్లా వ్యాప్తంగా ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి ఉపాధి పొందుతారు. వానాకాలం, యాసంగి పంటలను సాగుచేస్తూ కుటుంబాలను పోషించుకుంటారు. సమైక్య రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్తు కొరత కారణంగా రైతులకు ఉపాధి కరువయ్యేది. కనీసం మూడు, నాలుగు గంటలు కూడా కరెంటు ఉండేది కాదు. దీంతో వేసిన పంటలు ఎండిపోయి బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లేవారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు 24 గంటల మెరుగైన విద్యుత్తు సరఫరాను ప్రారంభించింది. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- నిర్మల్ , నమస్తే తెలంగాణ/ లక్ష్మణచాంద/ ఖానాపూర్



లక్ష్మణచాందలో పొలానికి నీరందిస్తున్న విద్యుత్ మోటార్

మోడల్ జిల్లాగా తీర్చిదిద్దుదాం

- వార్డులను దత్తత తీసుకోండి
- అధికారులతో కలెక్టర్ ప్రశాంతి
- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు
- హాజరైన కలెక్టర్, జేసీ

16



కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

నిర్మల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మోడల్ జిల్లాగా తీర్చిదిద్దడానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రశాంతి కోరారు. మంగళ వారం కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో జేసీ శివలింగయ్యతో పాటు ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేక్ కట్‌చేసి అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. జిల్లా కేంద్రాన్ని క్లీన్ సిటీగా మార్చేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు వార్డులను దత్తత తీసుకొని స్వచ్ఛ వార్డులుగా మార్చేందుకు కృషి చేయాలని కోరారు. స్థానిక వనరులను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. -నిర్మల్ టౌన్

ప్రజలకు అందుబాటులో ఉండేందుకే..



క్యాంపు కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

- క్యాంపు కార్యాలయాలు
- ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్
- ఖానాపూర్‌లో క్యాంపు కార్యాలయం ప్రారంభం

వివరాలు 6 లో...

అమలు అంతంతే..!



- బాసర క్షేత్రంలో సత్ఫలితాలివ్వని బయోమెట్రిక్
- అమలులోకి వచ్చి నేటికి ఏడాది
- అధికారుల నిర్లక్ష్యం!
- నేడు ఆలయ పాలక వర్గ తొలి సమావేశం

వివరాలు 6 లో...

బేల్సరి రాంపూర్‌లో ఒకరి ఆత్మహత్య

భీంపూర్: మండలంలోని బేల్సరి రాంపూర్‌లో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఉదంతం మంగళవారం ఉదయం వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు భీంపూర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మేస్రం నాగోరావు (42) తన చేనులో పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్న విషయాన్ని చేనులోకి వెళ్లిన కుటుంబీకులు మంగళ వారం ఉదయం గమనించారు. ఇతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీఆర్వో రాజేశ్వర్ సంఘటన స్థలానికి వచ్చి పంచనామా చేశారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలిం చారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. భీంపూర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు లారీలు ఢీ : పలువురికి గాయాలు

సోన్: మండలంలోని కడ్తాల్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమా దంలో లారీ డ్రైవర్, క్లీనర్‌లకు గాయాలైనట్లు ఎస్సై ప్రదీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మధ్యప్రదేశ్ నుంచి నిజామా బాద్ వెళ్తున్న లారీ, ఆగ్రా నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న మరో లారీ ఓవర్ టేక్ చేయబోయి నిజామాబాద్ వెళ్తున్న లారీని ఢీకొట్టడంతో పక్కకు పల్టీలు కొట్టడంతో అందులో ఉన్న డ్రైవర్, క్లీనర్‌లకు గాయా లయినట్లు ఎస్సై తెలిపారు. వెంటనే వీరిని నిర్మల్ ఏరియా దవాఖా నకు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలే



పాత బస్టాండ్‌లో ట్రాఫిక్ లైన్ ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ ఎస్సై

నిర్మల్ కల్చరల్ : ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ ప్రాంతంలో వాహనాల రద్దీతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడడంతో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు ప్రత్యేక లైన్‌ను ఏర్పాటు చేశారు. వాహన దారులు సెంట్రల్ పార్కిం గ్‌లోనే తమ వాహనాలను నిలుపాలని నో పార్కింగ్‌లో వాహనాలను నిలిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

షార్ట్ సర్క్యూట్‌తో కొట్టం దగ్ధం



పిప్పల్‌కోటిలో దగ్ధమైన పశువుల కొట్టం

భీంపూర్ : మండలంలోని పిప్పల్‌కోటిలో మంగళవారం తెల్లవారు జామున పెద్ద అగ్ని ప్రమాదం తప్పిపోయింది.వివరాలు..మంగళ వారం తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో అంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో అల్లా బకష్ అనే రైతుకు చెందిన పశువుల కొట్టం నుంచి అగ్ని కీలలు రావటం గమనించిన వారు అందరినీ అప్రమత్తం చేశారు. బిందెలు, డ్రమ్ములతో నీళ్ల పోసి మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే ఆ లోపే కొంత నష్టం జరిగిపోయింది. కొట్టంపైన ఉన్న ఎండుగడ్డికి పైనున్న విద్యుత్ తీగలతో షార్ట్ సర్క్యూట్ మూలంగా మంటలయ్యాయి. తద్వారా వ్యాపించిన అగ్నికీలల్లో అరక వస్తువులు, స్ప్రే పంపులు, నౌజళ్లు తదితరాలు కాలిబూడిదయ్యాయి. ఈ రైతు ఆ రోజు యాధృచికంగా మరో స్థలంలో కట్టివేయటంతో ఆ మూగజీవాలు ప్రమాదం నుంచి బయటపడ్డాయి. గ్రామస్తులు సకా లంలో స్పందించటంతో ఆ రాత్రి వేళల పిప్పల్‌కోటికి పెద్ద అగ్నిప్ర మాదం తప్పిందని సర్పంచ్ జాదవ్ ప్రేమలత, ఎంపీటీసీ గడ్డం పద్మ అన్నారు. ఇదిలా ఉంటే బాధితుడి ఫిర్యాదు మేరకు తహసీల్ అధికా రులు, పోలీసులు, విద్యుత్ శాఖ సిబ్బంది పంచనామా చేశారు. మొత్తంగా నష్టం రూ.50 వేల వరకు ఉంటుందని అంచనా వేశారు.

రెండేళ్ల వివాదానికి తెర

సామరస్యంగా సమస్య పరిష్కారం

నర్సాపూర్ (జి): ఐక్యమత్యంగా ఉంటే గ్రామాభి వృద్ధి సాధించవచ్చని ఎస్సై రాంనర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రెండు సంవత్సరా లుగా ఇరువర్గాల మధ్య కొనసాగుతున్న వివాదా నికి ఎస్సై, తహసీల్దార్ నర్సయ్య మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సామర స్యంగా పరిష్కరించారు. వివరాల్లోకి వెళితే.. ప్రార్థన మందిర నిర్మాణానికి సంబంధించి ఇరువ ర్గాల మధ్య కొనసాగుతున్న వివాదాన్ని గ్రామస భలో పెద్ద మనుషుల సమక్షంలో సమస్యను పరి ష్కరించారు. ప్రార్థన మందిర ఏర్పాటుకు గ్రామ స్తులకు ఎలాంటి అభ్యంతరం లేదని తీర్మానిం చారు. నర్సాపూర్ (జి) ఎల్లప్పుడు లౌకిక వాదా నికి లోబడి ఉంటుందని, కలిసి మెలిసి ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని ఇరువర్గాల ప్రజలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచుకు న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ్ర రేఖ రమేశ్, ఈవో అజీజ్‌ఖాన్, ఏఈవో అక్షయ్‌కు మార్, కారోబార్ చిన్నయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి బర్కుంట నరేందర్, గంగారాం, చిన్న రామయ్య, ఉప సర్పంచ్ రహీజ్ ఖాన్, ఆసీఫ్, నరేందర్ తది తరులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో మాట్లాడుతున్న ఎస్సై రాంనర్సింహారెడ్డి

మాంసం దుకాణాల్లో మున్సిపల్ అధికారుల తనిఖీలు

నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా కేంద్రంలోని వివిధ వ్యాపార సముదాయాల్లో మాంసం చికెన్ విక్రయిస్తున్న దుకాణాలను మంగళవారం నిర్మల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురారి ఆధ్వ ర్యంలో హెల్త్ అసిస్టెంట్ సుధాక ర్‌రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. మాంసం దుకా ణాల వద్ద ఈగలు, దోమల బెడ దను నివారించాలని ఆరోగ్యకర మైన మాంసాన్ని విక్రయించా లని వారు విక్రయదారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొ న్నారు.



దుకాణాలను తనిఖీ చేస్తున్న మున్సిపల్ అధికారులు



ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్న మున్సిపల్ అధికారులు

ప్లాస్టిక్ దుకాణాలపై...

పట్టణంలోని వివిధ మార్కెట్లో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ దుకాణాలపై మున్సిపల్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. మయూరి హోటల్‌లో నిబంధన లకు విరుద్ధంగా నిల్వ చేసి ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకు న్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది నాయకులు ఫయాజ్, సంజయ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

సారంగాపూర్ : మండలంలోని నాగాపూర్‌తండా వద్ద అక్ర మంగా నిలువ ఉంచిన కలపను మంగళవారం ఫారెస్టు అధికా రులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉండగా... నాగాపూర్‌తం డాలో గుర్తుతెలియని వ్యక్తులు ఊరుబయట పెంటకుప్పల్లో 26 టేకు దుంగలను దాచి ఉంచిన విషయం ఎఫ్ఎస్‌వో ఖాదీర్, ఎఫ్‌బీవో అన్నపూర్ణలకు తెలియడంతో అక్కడి వెళ్లి పట్టుకు న్నారు. పట్టుకున్న కలప విలువ రూ. 1.20లక్షలు ఉంటుందని ఫారెస్టు అధికారులు తెలిపారు. ఎవరైన కలపను అక్రమంగా తరలిస్తే కేసులు నామోదు చేస్తుమన్నారు. ఎఫ్ఆర్‌వో ఇదాత్ అలీ ఆదేశాల మేరకు ఈ కలపను పట్టుకున్నట్లు చెప్పారు.



ఫారెస్టు అధికారులు పట్టుకున్న కలప

108 అంబులెన్స్‌లో ప్రసవం



అంబులెన్స్‌లో తల్లి, బిడ్డలు

నేరడిగొండ : మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన తర్నం బి గ్రామానికి చెందిన సిడాం మధుబాయి మంగళవారం 108 అంబులె న్స్‌లో ప్రసవించినట్లు అంబులెన్స్ పైలట్ శ్రీనివాస్, ఈఎంటీ గంగాధర్ తెలిపారు. తర్నం (బి)లో గర్భిణి నొప్పులతో బాధపడుతుందన్న సమా చారం ఇచ్చారు. దీంతో వెంటనే గ్రామానికి చేరుకుని తిరిగి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో కుప్తి వద్ద ప్రసవించింది. దీంతో ఆమెకు మగబిడ్డ జన్మించాడు. అనంతరం తల్లి, పాపను నేరడిగొండ వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరిశీలించి తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు సరైన సమయంలో స్పందించినందుకు అంబులెన్స్ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

అదృశ్యమైన వ్యక్తులను అప్పగించిన పోలీసులు

కడెం : మండలంలోని చిట్యాల్ గ్రామానికి చెందిన మంగే తిరు మల-వెంకటరమణ దంపతుల కొడుకు మంగే సిద్ధకిశోర్ (3), కూతురు మంగే ప్రవంతి (2) తల్లి తిరుమల (వర్ణ) (28)లు గత నెల 6వ తేదీన అదృశ్యం కాగా, తిరుమల సోదరుడు బత్తుల శ్రీనివాస్ డిసెంబర్ 30న కడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు మంగళ వారం వారిని పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఏఎస్సై జీ నారాయణ వివరాల ప్రకారం.. గత నెల 6న దవాఖానకు ఇంటి నుంచి బయలుదేరిన తల్లి పిల్లలు తిరిగి ఇంటికి రాకపోవడంతో వారి ఆచూకీ కోసం వెతికినా లభ్యం కాలేదు. దీంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వారి ఆచూకీ కోసం వెతకడంతో తిరుమల వారి స్వగ్రామమైన నెల్లూ రుకు వెళ్లి తిరిగి వచ్చి, నిర్మల్‌లోని హాస్టల్‌లో తన పిల్లలతో కలిసి ఉంటూ పని చేస్తున్నదని తెలుసుకొని మంగళవారం వెళ్లి పట్టు కొచ్చి స్థానిక పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో అప్పగించినట్లు ఏఎస్సై జీ నారాయణ తెలిపారు.

మందుల దుకాణంలో చోరీ

కడెం : మండల కేంద్రంలోని శ్రీ గణేశ్ మెడికల్ షాపులో సోమవారం రాత్రి దొంగలు పడి రూ.10 వేల నగదును అపహరించినట్లు మెడి కల్ నిర్వాహకుడు సత్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై నారా యణ మంగళవారం తెలిపారు. ఈ మేరకు విచారణ చేపట్టినట్లు వెల్లడించారు.

టూటౌన్ ఎస్సైకి ఉద్యోగోన్నతి



సీఐగా ఉద్యోగోన్నతి పొందిన శ్రీనివాస్

ఆదిలాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ : జిల్లా కేంద్రంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ ఐగా పనిచేస్తున్న నర్సింగోజు శ్రీనివాస్‌కు సీఐగా ఉద్యోగోన్నతి లభించింది. ఎస్సైగా శ్రీని వాస్ గతంలో ఉమ్మడి జిల్లాలో తాండూర్, మాదారం, బోథ్, ఆదిలాబాద్ వన్ టౌన్, సారంగాపూర్, ఇంద్రవెల్లి, ఆదిలాబాద్ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిం చారు. కాగా.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిల్లాలో పలువురు ఎస్ఐలకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఉత్త ర్వులు జారీ చేయగా.. ఇందులో నర్సింగోజు శ్రీనివాస్‌కు ఉద్యోగోన్నతి లభించింది. శ్రీనివా స్‌ను సీఐగా గోదావరిఖని టూటౌన్ ఎస్‌హెచ్ వోగా బదిలీ చేశారు. పోలీసు అసోసియేషన్ ప్రతినిధులు, పోలీసు సిబ్బందితో పాటు పలు వురు అధికారులు అభినందించారు.

కేంద్ర గిరిజన మంత్రితో అల్లోల భేటీ



కేంద్రమంత్రితో మాట్లాడుతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీ నగేశ్, వేణుగోపాలచారి

నిర్మల్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర దేవాదాయ, గృహ, న్యాయశాఖల మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మంగళవారం ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రి జ్యూవల్ ఓరామ్‌ని కలిశారు. ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వేణుగోపాలచారి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గొడం నగేశ్, రాష్ర్టానికి చెందిన మంత్రులు సీతారాంనాయక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కేంద్ర మంత్రిని కలిశారు. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు దేశం నలుమూలాల నుంచి భక్తులు తరలి వచ్చే మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర మంత్రిని కోరారు. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన ఈ పండుగకు ఆసియా ఖండంలోనే అతిపెద్ద ట్రైబల్ ఫెస్టివల్‌గా పేరుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి ఈయేడు కోటికి పైగా భక్తులు జాతరకు వచ్చే అవకాశం ఉన్నందున మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని సూచించారు. అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కువగా ఉన్న ఆదిమ గిరిజనులు, ఇతర గిరిజనుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని కోరారు.

సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన టీడీడీసీ చైర్మన్



సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చైర్మన్

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ సంస్థ చైర్మన్ లోక భూమారెడ్డి మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు..

ఎరువులు, విత్తనాలు

పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న రాష్ట్ర అధికారులు

నిర్మల్‌టౌన్: ఎరువులు, విత్తనాలు పక్కదారి పట్టకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పార్థసారథి ఆదేశించారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి అధికారి అమ్రేశ్ కుమార్, మార్కెటింగ్ జిల్లా అధికారి కోటేశ్వర్‌రావు, వ్యవసాయ శాఖాధికారులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ ఈ నెల ఒకటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఎరువులు, విత్తనాలను ఆధార్ కార్డు అనుసంధానంతో పీవోఎస్ మిషన్ల ద్వారా రైతులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిని సమగ్రంగా అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ విధానంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పీవోఎస్ మిషన్లు అందించిన డీలర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోజు వారీగా స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారులు పాల్గొన్నారు.

వంద శాతం పన్ను వసూళ్లు సాధించాలి

- డీపీవో శ్రీనివాస్
- బీర్నంది గ్రామ పంచాయతీలో రికార్డుల పరిశీలన



బీర్నంది గ్రామపంచాయతీలో మాట్లాడుతున్న డీపీవో శ్రీనివాస్

ఖానాపూర్: మండలంలోని మారుమూల గ్రామమైన బీర్నంది గ్రామపంచాయతీని మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పంచాయతీ సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రజల నుంచి పన్ను వసూళ్లను సత్వరంగా చేయాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టంలో ఉన్న విధంగా 12 అంశాల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. పన్నుల వసూళ్లలో అశ్రద్ధ చేస్తే శాఖపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ పారిశుధ్యం, మంచినీటి సరఫరాపై కూడా దృష్టి పెట్టాలన్నారు. అలాగే ఓడీఎఫ్ పథకంలో ప్రజలు నిర్మించుకుంటున్న వ్యక్తిగత మరుగుదొడ్ల సత్వరంగా పూర్తి అయ్యేందుకు వారిని ప్రోత్సహించాలన్నారు. పూర్తి చేయించుకున్న గ్రామస్తులకు ఫారం నెంబర్ 21ని అనుసరించి ఈజీఎస్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి వారికి బిల్లుల చెల్లింపు జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్డీ చిక్యాల రత్నాకర్‌రావ్, గ్రామ సర్పంచ్ జక్కుల నవీన్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి వెంకట రమణ, కారోబార్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ ఎస్‌డీపీసీగా రాథోడ్ రమేశ్



నిర్మల్‌టౌన్: జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా రాథోడ్ రమేశ్ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ధర్మయ్య గత నెల 31న ఉద్యోగ విరమణ చేయడంతో ఆయన స్థానంలో ఆసిఫాబాద్‌లో పనిచేస్తున్న రమేశ్‌ను ప్రభుత్వం ఇక్కడికి బదిలీ చేయడంతో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ కార్యాయంలో కలెక్టర్ ప్రశాంతి, జేసీ శివలింగయ్యను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఖానాపూర్‌లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

ఖానాపూర్: మండల కేంద్రంలోని శ్రీవాసవీ శివపంచాయతన రమాసత్యనారాయణ స్వామి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా మంగళవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీసరస్వతి అభిషేక్‌శర్మ పలువురు దంపతులతో వ్రతాలు ఆచరింపజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు బండారి విశ్వనాథం, పాలెపు సుదర్శన్, మహాజన్ జలంధర్‌గుప్త, చిటికేసి భూమయ్య, గన్నారపు రాజేందర్ పాల్గొన్నారు.



ఐఎంఏ రద్దు కేంద్ర నిర్ణయంపై డాక్టర్ల నిరసన



నల్లబ్యాడ్జీ ధరించి రోగులకు చికిత్స చేస్తున్న వైద్యుడు

నిర్మల్, నమస్తే తెలంగాణ: ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌ను రద్దు చేసి దాని స్థానంలో నేషనల్ మెడికల్ కౌన్సిలింగ్ తీసుకురావాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై జిల్లాలో వైద్యులు మంగళవారం నిరసన పాటించారు. ఐఎంఏ కేంద్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. డాక్టర్లకు ఏ మాత్రం ప్రాధాన్యత లేకుండా వైద్య విద్యను వ్యాపారమయం చేసే విధంగా తీసుకొస్తున్న చట్టాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ అప్పాల చక్రధారి ఈ నిరసనకు నాయకత్వం వహించారు. ఎన్‌ఎంసీ వస్తే వైద్యంపై ప్రభుత్వ నిరంకుశ ఆధిపత్యం పెరుగుతుందని వెంటనే బిల్లును ప్రవేశపెట్టకుండా నిరోధించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా డాక్టర్లందరూ ఈ బిల్లును వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు చక్రధారి, నిర్మల్ బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాజేందర్, డాక్టర్ రమణగౌడ్, ముకేశ్, కృష్ణంరాజు, డాక్టర్ శ్రీకాంత్, సునీల్, దేవిదాస్, రామకృష్ణ, మురళీధర్, చింతపండు రవికుమార్ పాల్గొన్నారు.

కలెక్టర్, జేసీలను కలిసిన గెజిటెడ్ అధికారులు



కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు

నిర్మల్, నమస్తే తెలంగాణ: కలెక్టర్ ప్రశాంతి, జేసీ సీహెచ్.శివలింగయ్యలను మంగళవారం గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి అధికారులందరూ కలిసి రావాలని కలెక్టర్ కోరారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాంరెడ్డి, మోహన్, ప్రతినిధులు ముత్యంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్‌పాండే, పీజీ రెడ్డి, గంగాధర్, వేణుగోపాలకృష్ణారెడ్డి, గంగాధర్, సాయిరాం, శేఖర్ ఉన్నారు.

తెలంగాణ ప్రభుత్వంలోనే ఉద్యోగులకు గుర్తింపు

నిర్మల్‌టౌన్: తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా విద్యుత్ సరఫరాను మెరుగు పరిచిందని తెలంగాణ పవర్ డిస్ట్రిబ్యూషన్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు ప్రకటించిన నేపథ్యంలో డీఈ మధుసూదన్‌కు ఇంజినీర్ల సంఘం, ఉద్యోగాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం నాయకులు లక్ష్మీరాజ్యం, మధుకర్, శ్రీనివాస్, భద్రయ్య, ఉమ, కిశోర్, ప్రభాకర్, దేవ్‌రావు, మల్లేశ్, రహీం పాషా, ప్రభుదాస్, నారాయణ, పోచయ్య పాల్గొన్నారు.

కోతుల చెలగాటం ప్రజలకు ప్రాణ సంకటం



ఖానాపూర్‌లోని వీధుల్లో కోతుల కిష్కింధ కాండ

ఖానాపూర్: స్థానిక గ్రామపంచాయతీలో కోతుల బెడద మితిమీరిపోయింది. నిన్న మొన్నటి దాకా వందల సంఖ్యలో ఉన్న కోతులు నేడు వేల సంఖ్యలో సంచరిస్తున్నాయి. ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు ప్రజల నివాస గృహాలపై పడి కనిపించిన వస్తువులు, ఆహార పదార్థాలు, ఇంట్లో నిలువ ఉంచుకున్న దినుసులను ఎత్తుకెళ్లి అడ్డుకునే వారిపై దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో పలువురు కాళ్లు చేతులు విరగ్గొట్టుకున్నారు. చేతిలో సంచి కనిపిస్తే చాలు మీదపడి లాక్కువెళ్తున్నాయి. కూరగాయలు, పండ్లు అమ్ముకునే వ్యాపారులపై కూడా దాడులు చేస్తున్నాయి. పండ్లు కూరగాయలను, మక్కెన్లను బలవంతంగా లాక్కొని వెళ్తున్నాయి. ఇక నివాస గృహాల్లో తలుపులు ఏమాత్రం తెరిచి ఉంచినా నేరుగా వంటపాత్రలతో సైతం ఎత్తుకొని వెళ్తున్నాయి. ఇంత జరుగుతున్నా, ఇటు గ్రామపంచాయతీ వారు కాని, అటు అటవీశాఖ అధికారులుగాని పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీపీ ఆధికారులు కోతులు పట్టే పని తమది కాదని ఆది ఆటవీశాఖ పరిధిలోకి వస్తుందని అంటున్నారు. పట్టణంలోని రోడ్లపై కనీసం స్వేచ్ఛగా నడిచి వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరినీ గాయపరుస్తున్నాయి. ఈ కోతుల మందల్లో కూడా గ్రూపులుఉన్నాయి. ఒక కోతుల గ్రూపు మరో కోతులుండే ప్రాంతానికి వస్తే కిష్కింధకాండను తలపింపజేస్తాయి. ఖానాపూర్ ప్రభుత్వ దవాఖాన దగ్గర ప్రతిసారి కోతుల కొట్లాట భీకరంగా జరుగుతుంది. కోతులు కొట్లడుకుంటున్నాయంటే ఇక రోడ్లపై నడిచే వారు ఎక్కడి వారు అక్కడే ఆగిపోవాలి. వాహనాలను నిలిపివేసే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గాలు ఉమ్మడి కార్యాచరణ చేపట్టి కోతుల బెడదను నివారించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

పెంబి వీడీసీ ఎన్నిక



గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు

పెంబి: పెంబి గ్రామ అభివృద్ధి కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుర్మ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొడగంటి నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల మల్లేశ్, కోశాధికారిగా తులాల సదాశివ్, సలహా సభ్యులుగా మల్లపల్లిస్వామి, శేఖర్‌గౌడ్, శ్రీహరి, నారాయన, అర్జన్న, నర్సయ్య, నరేశ్, మహేందర్, ధర్మేందర్, వేణు, సహీఫ్ అలీ, మల్లయ్య ఎన్నికయ్యారు.

ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోవాలి



ఆశ వర్కర్లకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య మిత్ర సునీత

పెంబి: ఆరోగ్యశ్రీ పథకాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య మిత్ర సునీత అన్నారు. మంగళవారం పెంబి పీహెచ్‌సీలో ఆశ వర్కర్లకు ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పించారు. గుండె, కిడ్నీ, క్యాన్సర్, గొంతు, న్యూరో, ఆర్థో, గర్భాశయ మొదలగు 948 రకాల వ్యాధులకు ఉచితంగా చికిత్స చేస్తారని తెలిపారు. తెల్లరేషన్, అంత్యోదయ, అన్నపూర్ణ, టీఏపీ, ఆర్ఏపీ కార్డు ఉన్న వారు అర్హులన్నారు. వివరాలకు సెల్ నంబర్ 8333816531, 9676136425లో సంప్రదించాలని కోరారు. పెంబి పీహెచ్‌సీ పరిధిలోని ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

ఖానాపూర్: మహారాష్ట్రలోని పూనే జిల్లా భీమా కోరేగాంలో సోమవారం నిర్వహించిన మహావీర్ రెజిమెంట్ దినోత్సవంలో దళిత సంఘాలపై మతోన్మాద శక్తులు దాడి చేసి, వాహనాలను ధ్వంసం చేసిన కేసులో నిందితులను వెంటనే గుర్తించి శిక్షించాలని ఖానాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు ఖానాపూర్ ఐబీలో మాట్లాడుతూ..మహావీర్ రెజిమెంట్ దినోత్సవం జరుపుకుంటున్న దళితులపై దాడులు జరుగడం అమానుషమన్నారు.సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జన్నారపు శంకర్, దాసరి రాజేశ్వర్, గొర్రె గంగాధర్, మద్దెల ముత్యం, జన్నారపు రమేశ్, కుంటాల గజేందర్, మ్యాదరి రాజేశ్వర్, మగ్గిడి సురేశ్, అనంతుల తిరుపతి తదితరులున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి



సీఐకి స్వీటు తినిపిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

పెంబి: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఐ ఆకుల ఆశోక్ అన్నారు. ఇటీవల ఖానాపూర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన తరువాత మంగళవారం మొదటి సారిగా పెంబి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. రికార్డులను పరిశీలించి క్రైమ్ వివరాలను ఎస్సై సంజీవ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెంబి తండాలో గ్రామస్తులతో మాట్లాడారు. టీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్, ఎంపీటీసీలు రాజేందర్, అశ్వక్, ఉపసర్పంచ్ గాండ్ల శంకర్, నాయకులు సల్లా రామేశ్వర్‌రెడ్డి, మోత్కూరి శ్రీనివాస్, పుప్పాల మల్లేశ్, విజేందర్, సొన్న రాజేందర్, విలాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం



బాధితులను ఆపరేన్ల కోసం తరలిస్తున్న దృశ్యం

ఖానాపూర్: ఖానాపూర్‌లో మంగళవారం సర్కారు దవాఖానలో ఉచిత కంటి వైద్యశిబిరం జరిగింది. పెంబి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేత్ర వైద్య సహాయ అధికారి గంగవరం రాంరెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు వైద్య పరీక్షలు జరిపారు. మొత్తం 22 మంది కంటి చూపు మందగించిన వారు శిబిరానికి రాగా అందులో కంటి చూపు బాగా తగ్గిపోయి మోతె బిందుతో బాధ పడుతున్న ఏడుగురిని ఆపరేషన్ల కోసం ఆదిలాబాద్ సమీపంలోని మావలలో ఉన్న శేషన్న చెన్నావార్ డాక్టర్ ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాలకు సింహసేనా యూత్ అధ్యక్షుడు షేక్ షకీల్ ఆధ్వర్యంలో తరలించారు. ఆదిలాబాద్ ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల ఇన్‌చార్జి విశ్వాస్ , సింహసేన యూత్ ప్రధాన కార్యదర్శి ఐట్ల రాజేశ్, టీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు రహీం, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి తొట్టిని నిర్మించిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు



తర్లాపాడులో వలంటీర్లు నిర్మించిన నీటి తొట్టి

ఖానాపూర్: తర్లాపాడులో మంగళవారం పశువుల కోసం ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో వలంటీర్లు పశువుల తొట్టిని నిర్మించారు. బస్‌షెల్టర్ ప్రాంతంలో ఊడ్చి పరిసరాలను శుభ్రం చేశారు. ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 50 మంది వలంటీర్లు ప్రోగ్రాం అధికారి క్యాతం సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ముగిసిన శీతాకాల శిబిరం



మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

కడెం : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వారం రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ముగిసింది. మద్దిపడగలో డిసెంబర్ 27న ప్రారంభమైన ఈ కార్యక్రమం మంగళవారంతో ముగించారు. సర్పంచ్ సకినాల ప్రవీణ్, కళాశాల ప్రిన్సిపాల్ తుకారాం, ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారి కే సుధాకర్‌రెడ్డి, మద్దిపడగ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేశ్‌గౌడ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవా గుణం అలవడుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజన్న, బాలాజీ, స్వామి, సరిత, శరణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖానాపూర్

ntnews.com ntnirmal.com

దివ్యాంగులకు బస్ పాసుల పంపిణీ



బస్ పాసులు పంపిణీ చేస్తున్న నాయకులు

కడెం : నచ్చన్‌ఎల్లాపూర్‌లో మంగళవారం స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బొడ్డు గంగన్న ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి వచ్చిన బస్ పాసులను పంపిణీ చేశారు. 50 శాతం రాయితీతో దివ్యాంగులు బస్సుల్లో ప్రయాణించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు చిన్నరాజు, స్పందన కో-ఆర్డినేటర్లు గంధం మహేందర్, బండారి వెంకటేశ్, ఈజీఎస్ క్షేత్రసహాయకుడు జాడి కమలాకర్, వీడీసీ అధ్యక్షుడు నర్సయ్య, దివ్యాంగుల గ్రామ అధ్యక్షురాలు రాజారపు బుచ్చవ్వ, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడికి సన్మానం

కడెం : నచ్చన్‌ఎల్లాపూర్‌కు చెందిన స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బొడ్డు గంగన్నను మంగళవారం అటవీశాఖ అధికారులు సన్మానించారు. స్థానిక అటవీక్షేత్రాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులు శాలువా కప్పి సత్కరించారు. ఎఫ్ఎస్‌వో మహ్మద్ నజీర్‌ఖాన్, ఎఫ్ఎస్‌వో గీత, ఎఫ్‌బీవోలు దుర్గం ప్రభాకర్, కీర్తిరెడ్డి, సిబ్బంది ఆత్రం శ్రీనివాస్, ఆకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ పాలసీ అమలు చేయాలి

ఖానాపూర్: కలెక్టరేట్ ఎదుట గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక ఆధ్వర్యంలో రేపు తెలంగాణ ఎన్ఆర్ఐ పాలసీ సాధనా దీక్ష చేపడుతున్నట్లు వేదిక ప్రతినిధి దొనికెని కృష్ణ తెలిపారు. మంగళవారం ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఎన్ఆర్ఐ పాలసీ సాధనకు సంఘీభావంగా బుధవారం ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజా సంఘాలు, గల్ఫ్ కార్మికులు, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రీ ప్రైమరీ పాఠశాల కోసం తీర్మానం

కడెం : మద్దిపడగ పంచాయతీ పరిధిలోని కొత్తమద్దిపడ, పాతమద్దిపడగ గ్రామాల నుంచి దాదాపు 30 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నారని, వారికి అందుబాటులో ప్రీ ప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం గ్రామస్తులతో కలిసి తీర్మానం చేసినట్లు సర్పంచ్ సకినాల ప్రవీణ్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలకు విద్యార్థులు వెళ్లకుండా చూసుకుంటామని పోషకులు ముందుకొచ్చారన్నారు. విద్యాశాఖ అధికారులు గ్రామంలో ప్రీ ప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు.

రసాయన ఎరువులు వాడొద్దు

పెంబి: రైతుల పంటలకు మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడొద్దని మండల వ్యవసాయాధికారి వినోద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను పరిశీలించారు. పంటకు కాండం తొలుచు పరుగు ఆశిస్తే లీటర్ నీటికి క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఎరువులను కొనుక్కునే రైతులు ఆధార్ కార్డు తీసుకెళ్లాలని సూచించారు.



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏవో వినోద్

ముథోల్

ntnews.com ntnirmal.com

రోడ్డు పనుల తనిఖీ



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఏఈ విజయలక్ష్మి

తానూర్ : మండల కేంద్రం మీదుగా జౌల-సోనారి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఆర్‌అండ్‌బీ ఏఈ విజయలక్ష్మి పరిశీలించారు. రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని, పనులు నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత కొరవడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట సిబ్బంది ఉన్నారు.

పంటలు పరిశీలించిన ఏవో



వరి నారును పరిశీలిస్తున్న ఏఈవో లక్ష్మి

కుంటాల : మండలంలో మంగళవారం వ్యవసాయ అధికారులు యాసంగిలో సాగవుతున్న పంటలను పరిశీలించారు. ప్రస్తుతం బోరుబావుల కింద నాట్లు వేస్తున్నారు. వరినాట్లు వేసే విధానంపై ఏఈవో లక్ష్మి రైతులకు అవగాహన కల్పించారు. పెంచికల్‌పాడ్ గ్రామంలో మొక్కజొన్న పంటను పరిశీలించారు. రైతులకు సూచనలు చేశారు. స్థానిక రైతులు ఉన్నారు.

టాక్లీలో...

బాసర : మండలంలోని టాక్లి గ్రామంలో రైతులు సాగు చేసిన గోధుమ పంటలను ఏఈవో అమీర్ పరిశీలించారు. గోధుమ పంట ఏ రకానికి చెందిందో రైతులకు వివరించి పంటలకు సంబంధించిన పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. అంతే కాకుండా రైతులు తమ పంట పొలాల్లో దిగుబడి వచ్చే విధంగా భూసార పరీక్షలు కూడా నిర్వహించుకోవాలని సూచించారు.

మొక్కజొన్న పంట...



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏఈవో ఆకాశ్

భైంసారూరల్ : మండలంలోని వాలేగాం గ్రామంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను మంగళవారం ఏఈవో ఆకాశ్ పరిశీలించారు. మొక్కజొన్న పంటకు కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నందున 25-30 రోజుల పైరులో కార్బోఫ్యురాన్ 3 గుళికలను ఎకరానికి 3 కిలోలు ఆకుల సుడులలో వేయాలని రైతులకు సూచించారు. కాండం తొలుచు పురుగు ఆశించిన పంటలకు మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ వేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారుల సూచనలను రైతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించే అవకాశముందన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి
- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



చెక్కులను పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముథోల్ : అన్ని వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముథోల్ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ముథోల్ తహసీల్ కార్యాలయంలో షాదీముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను 19 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వీటితోపాటు ఇటీవల అనారోగ్యంతో ఉన్న శ్రీనివాస్‌కు రూ. 9వేలు, డి.మారుతికి రూ. 22,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతోపాటు కోట్‌గల్లి, నాయాబాదీలోని మసీద్‌కు రూ. 17 వేల చొప్పున మత పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా 50 కల్యాణలక్ష్మి దరఖాస్తులను ప్రభుత్వానికి పంపించి వారికిసైతం త్వరలోనే డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం చేపట్టిన భూసర్వేకు సంబంధించిన వివరాలను తహసీల్దార్ లోకేశ్వర్‌రావును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.8వేల చొప్పున డబ్బులను మే నెలలో రైతుల బ్యాంక్ ఖా తాల్లో జమ చేసే విధంగా రంగం సిద్ధం చేసిందన్నారు. ఎక్కడా లేని విధంగా రైతులకు 24 గంటల విద్యుత్ ఇచ్చిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వనిదేనన్నారు. రైతులు తమ పొలాల్లోన్ని ఆటో స్టార్టర్లను తొలగించుకోవాలని సూచించారు. దీంతో రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. అవసరం ఉన్నప్పుడు పారకానికి విద్యుత్ ఉపయోగించుకోవడంతో భూగర్భజలాలు సైతం స్థిరంగా ఉంటాయని అన్నారు. అంతకుముందు ఎడ్‌బిడ్ గ్రామంలో దళిత బస్తీ కింద భూ ములు ఇచ్చిన లబ్ధిదారులకు పట్టాపాస్‌పుస్తాకాలను పంపిణీ చేశారు. వీటితోపాటు చించాల, వెంకటపూర్ గ్రామాల్లో దళిత బస్తికిం ద పట్టాలను ఇవ్వని వారికి తక్షణమే ఇచ్చే విధంగా చూడాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం...

మండల కేంద్రమైన ముథోల్‌లోని నాన్‌సాబ్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతి పల్లెకు రోడ్డును వేయాలని సంకల్పంతో నిధులను మంజూరు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లక్ష్మీనర్సాగౌడ్, ముథోల్ సర్పంచి బోయిడి అనిల్, భైంసామార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ విజయభారతి, ఎంపీడీవో నూర్ మహ్మద్, ఆర్‌ఐ సత్యనారాయణ, ఎస్సై రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ అల్లం మల్లేశ్, నాయకులు సాయిబాబా, మగ్దూమ్, ఆజీజ్, కానోల్ల రాజేశ్వర్, రమేశ్ వార్డెన్, సర్పంచులు విఠల్,ఆత్మస్వరూప్, రెవెన్యూ సిబ్బంది, టీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలపై మక్కువ పెంచుకోవాలి



హల్దలో క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న ఎస్సై కుమారి రమేశ్

కుభీర్: విద్యార్థులు, యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని కుభీర్ ఎస్సై కుమారి రమేశ్ పిలుపు నిచ్చారు. మండలంలోని హల్ద గ్రామంలో అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచి దేవేందర్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఎన్జీవోలు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో రాణించే యువతకు పోలీస్‌శాఖలో ఉద్యోగాల భర్తీలో వెసులుబాటు ఉంటుందని, దీనిని యువత గమనించాలని సూచించారు. నిజ జీవితంలో క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని శారీరక, మానసిక ఒత్తిడిని జయించేందుకు క్రీడలు అవసరమన్నారు. కుభీర్-మహాగాం జట్ల మధ్య మ్యాచ్‌ను ప్రారంభించారు. నిర్వహకులు సీహెచ్. రాజు, కే.జీవన్, బి.గురుచరణ్, ప్రశాంత్‌లతో పాటు యువకులు, క్రీడాకారులు ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

బాసర : బాసర గ్రామానికి చెందిన పలువురు రైతులు మంగళవారం కలెక్టర్ ప్రశాంతికి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. బాసర శివారులో రేణుకాపూర్ చెరువు ఆయకట్టు కింద ఉన్న పంట పొలాలకు చెరువు నుంచి సాగునీటిని విడుదల చేయాలని కోరారు. మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా సదరు కాంట్రాక్టర్ తూము పనులు సరిగ్గా నిర్వహించకపోవడంతో పంట పొలాలకు నీరు రావడం లేదన్నారు. స్పందించిన కలెక్టర్ సమస్యను సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతులు దేవిదాస్‌రావు, సాగర్‌రావు, సంజీవ్‌రావు తదితరులున్నారు.

పశుసంతతి పురోభివృద్ధికి పాటుపడాలి



పశువులకు టీకాలు వేస్తున్న సర్పంచి, ఎంపీటీసీ తదితరులు

కుభీర్ : సమాజంలో పశువుల సంతతిని పెంచి పోషించినప్పుడే వ్యవసాయరంగం అభివృద్ధి సాధించ గలుగుతుందని స్థానిక సర్పంచి, ఎంపీటీసీ సభ్యుడు నాగుల మల్లన్న, బ్యారపు కానోబా అన్నారు. మంగళవారం మండలంలోని పార్డి(బీ) గ్రామంలో కుభీర్ పశువైద్యశాల ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. పశువుల పేడతోనే వ్యవసాయ భూములు సారవంతంగా ఉంటాయని దీంతో పంటలు అధిక దిగుబడులు వస్తాయన్నారు. పశువుల పేడ, మూత్రంతో ఎన్నో రోగాలు నయమవుతాయని అలాంటి గోమాతను ప్రతి ఇంట్లో పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పశువుల సంతతిని అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వం చేయూత అందిస్తోందన్నారు. గాలికుంటు నివారణ వ్యాక్సిన్‌ను రైతులు తమ పశువులకు వేయించుకుని వ్యాధి బారిన పడకుండా కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ ఎన్.సర్వోత్తం తన సిబ్బందితో కలిసి గ్రామంలోని ఎద్దులు, ఆవులు, లేగదూడలకు సుమారు 566 పశువులకు టీకాలు వేశారు. టీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి తూం రాజేశ్వర్, యఖీనొద్దీన్, షెరి సురేశ్, చిమ్మన్ పోశెట్టి, నాయకులు, రైతులు ఉన్నారు.

పీవోపీఏ కార్యదర్శిగా గాయత్రి



చాట్ల గాయత్రి

కుంటాల : రాష్ట్ర పద్మశాలీ సంఘం అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కుంటాలకు చెందిన చాట్ల గాయత్రి ఎన్నికయ్యారు. గాయత్రిని రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రకటించినట్లు గాయత్రి తెలిపారు. గాయత్రి ఎన్నిక పట్ల మండలంలోని పద్మశాలీ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

గుంతలు పూడ్చిన వలంటీర్లు



గుంతలను పూడ్చి వేస్తున్న విద్యార్థులు

భైంసారూరల్ : మండలంలోని ఎగ్గాం గ్రామంలో గోపాల్‌రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరం కొనసాగుతోంది. మంగళవారంతో ఈ శిబిరం ఐదో రోజుకు చేరుకుంది. వలంటీర్లు గ్రామంలోని రహదారులపై ఉన్న గుంతలను పూడ్చి వేశారు. గుంతల్లో మొరం వేసి పూడ్చారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. రోడ్డును చదును చేయడంతో వాహనాదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి రవికుమార్, అధ్యాపకులు సుధాకర్, రాణి, వలంటీర్లు, నాగేందర్, సంతోష్, రమ్య, రవళి, జ్ఞానేశ్వరి, శివాజీ, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు

తానూర్ : మండలంలోని ఎల్వీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం 2018 న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. తరగతి గదిలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవీదాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అమలు అంతంతే..!

బాసర : బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో బయోమెట్రిక్ విధానం అంతంత మాత్రంగానే అమలవుతుందని భక్తులు అంటున్నారు. ఆలయంలో పని చేసే ఉద్యోగులతో పాటు అర్చకులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించేలా దేవాదాయ శాఖ బయోమెట్రిక్ విధానాన్ని గతేడాది జనవరి ఒకటి, 2017న అమలులోకి తెచ్చింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ విధానం సక్రమంగా నడువడంలేదు. ఉద్యోగులతో పాటు అర్చకులు, సిబ్బంది సమయ పాలన పాటించాల్సి ఉన్నప్పటికీ కొందరు ఉద్యోగులు పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అనివార్య కారణాలతో ఉద్యోగులకు అరగంట ఆలస్యమైతే అనుమతి ఇచ్చేలా చర్యలు చేపట్టారు. ఆ తరువాత వస్తే సగం దినం మాత్రమే నమోదు చేయాల్సి ఉండగా.. ఆ రోజంతా విధి నిర్వహణలో ఉన్నట్లు రికార్డుల్లో నమోదు చేసుకుంటున్నారు. ఉద్యోగులు విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే ముందు వేలి ముద్రలు వేయాల్సి ఉన్నప్పటికీ కొందరు పాటించడం లేదు. గతంలో ఓ పూజారి విధులకు రాని దినాల్లో అప్పటి ఈవో రమణమూర్తి గైర్హాజరు వేస్తే.. ఆ పూజారి రిజిస్టర్‌లోని పేజీని చించివేసిన ఘటన అప్పట్లో చర్చనీయాంశమైంది. ఉన్నతాధికారులు ప్రస్తుతం ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాల్సిన అవసరం ఉందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.కొందరు ఉద్యోగులు విధులకు ఆలస్యంగా హాజరవుతున్నారు. బయోమెట్రిక్ యంత్రం కొన్ని సమయాల్లో పని చేస్తున్నప్పటికీ మిషన్ చేడిపోయిందంటూ రిజిస్టర్‌లో హాజరు నమోదు చేసుకున్నారు. నిబంధనల ప్రకారం.. బయోమెట్రిక్ యంత్రం సీసీ కెమెరాల నిఘా నీడలో ఉండాలి. ఇక్కడ మాత్రం అలా లేదు. దీంతో అధికారులు, ఉద్యోగులు తమకు ఇష్టం వచ్చినట్లు విధులు నిర్వర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నేడు పాలక వర్గ సమావేశం...

ప్రభుత్వం బాసర సరస్వతీ ఆలయానికి నూతనంగా నియమించిన 14 మంది సభ్యులతో కూడిన ఆలయ పాలక వర్గ సభ్యులు బుధవారం తొలిసారిగా సమావేశం కానున్నారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు, ఈ నెల 22న జరిగే వసంత పంచమి ఏర్పాట్లు తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ఆలయ పాలకవర్గ సభ్యులు ఏవిధంగా పరిష్కరిస్తారో చూడాల్సి ఉంది.

ప్రజలకు చేరువలో ప్రజా ప్రతినిధులు

- ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్
- ఖానాపూర్‌లో క్యాంపు కార్యాలయం ప్రారంభం



ఖానాపూర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రేఖానాయక్

ఖానాపూర్: ప్రజలకు మరింత చేరువలో ప్రజాప్రతిధులు ఉండేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని నియోజకవర్గాల్లో శాసన సభ్యులకు క్యాంపు కార్యాలయాలు నిర్మించారని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. మంగళవారం ఆమె ఖానాపూర్‌లో రూ. 66 లక్షలతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రేఖానాయక్ మాట్లాడుతూ ఉమ్మడి పాలనలో శాసన సభ్యులను ప్రజలు కలవాలంటే ఎన్నో ఇబ్బందులు ఉండేవని, వారు ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదన్నారు. ఇప్పుడు స్వరాష్ట్రంలో ప్రతి రోజు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని చెప్పారు. క్యాంపు కార్యాలయాల నిర్మాణాలతో ప్రజలకు చాలా దగ్గరగా ఉండే అవకాశం ఎమ్మెల్యేలకు వచ్చిందని తెలిపారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా ఇకపై తనను క్యాంపు కార్యాలయంలో కలవచ్చని సూచించారు. భవనాన్ని నాన్యతగా నిర్మించిన ఆర్‌అండ్‌బీ డీఈ మల్లారెడ్డి, గుత్తేదారు బాబన్నను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆకుల శోభారాణి, మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్, సర్పంచి నేరెళ్ల సత్యనారాయణ, జడ్పీటీసీ తాళ్లపెల్లి సునీత, ఆత్మ కమిటీ చైర్మన్ డి. రాజారెడ్డి, ఎంపీటీసీలు కల్లెడ రాజవ్వ, గుగ్లావత్ కిషన్, ఆర్‌ఎస్‌ఎస్ ఖానాపూర్ కన్వీనర్ పుప్పాల గజేందర్, తిమ్మాపూర్ కన్వీనర్ కడార్ల గంగనర్సయ్య, కడెం కన్వీనర్ హపావత్ రాజేందర్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కిశోర్, కార్యదర్శి గొర్రె గంగాధర్, అంకం రాజేందర్, తాళ్లపెల్లి రాజగంగన్న, పట్టణ అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజేందర్, కావలి సంతోష్‌కుమార్, జన్నాపు శంకర్, మైనార్టీ మండల నాయకులు సయ్యద్ ఫయీమ్, షేక్ షకీల్, ఎంఏ రహీమ్, ఇర్ఫాన్, కౌట మహేశ్, వొలుగుల వెంకటేశ్, కరిపె శ్రీనివాస్, నామెడ ధర్మరాజు, కొప్పుల రాజేశ్వర్, తూము చరణ్‌కుమార్, నడిమెట్ల కిషన్, అజ్మీరా శంకర్‌నాయక్, బలాష్టు చిన్నారెడ్డి, ఎంపీడీవో విలాస్‌గౌడ్, ఆర్‌అండ్‌బీ డీఈ మల్లారెడ్డి, పంచాయతీరాజ్ డీఈ టి. శంకరయ్య, ఏఈ భీంసింగ్, ఎస్సై వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించండి

విద్యానగర్‌లోని బీసీ హాస్టల్ వెనుక భాగం నుంచి సుభాష్‌నగర్‌కు వెళ్లే లింకు రోడ్డు చాలా అధ్వానంగా ఉందని ఆ కాలనీ వాసులు మంగళవారం ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేసినప్పటికీ పనులు మాత్రం జరుగలేదన్నారు. రోడ్డు మధ్యలో కరెంటు స్తంభాలు అడ్డుగా ఉన్నాయని, ఆ స్థంభాలను తీసివేసి పక్కన వేయించాలని, సుభాష్‌నగర్ వీధిని కలుపుతూ సీసీ రోడ్డు వేయించాలని ఆ కాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. సీసీ రోడ్డు నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని పీఆర్ డీఈ శంకరయ్యను ఎమ్మెల్యే ఆదేశించారు.

పీఆర్టీయూ క్యాలెండర్ల ఆవిష్కరణ

పీఆర్టీయూ 2018వ క్యాలెండర్లను ఎమ్మెల్యే రేఖానాయక్ తమ నివాస గృహంలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్ష, కార్యదర్శులు దాసరి నర్సయ్య, అంబటి రాజన్న, ఎస్. శ్రీనివాస్, వాల్గోట్ కిషన్, శ్రీనివాస్, వెంకట రమణ, భానుప్రసాద్, సీ. సత్తయ్య, లింగమూర్తి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దూడ నామకరణ మహోత్సవం





ఆవు, దూడలకు పూజలు చేస్తున్న మహిళలు, దూడను తొట్లెలో ఉంచి నామకరణం చేస్తున్న మహిళలు

ఖానాపూర్: ఖానాపూర్‌లో మంగళవారం ఒక అరుదైన అంశం చోటుచేసుకుంది. స్థానిక శ్రీవాసవీ కన్యకా పరమేశ్వర ఆలయంలో ఇటీవలే ఒక ఆవు దూడకు జన్మనిచ్చింది. ఈ దూడకు మహిళలు ఘనంగా నామకరణ మహోత్సవం చేశారు. గన్నారపు రాజేందర్ అనే వ్యక్తి ఆలయానికి లక్ష్మి అనే పేరుతో పిలిచే ఆవును బహుమానంగా ఇచ్చారు. ఈ ఆవు సంకట చతుర్ధశి రోజున మగ దూడకు జన్మనిచ్చింది. దాంతో ఆర్య వైశ్యులు, ఆవును దానం చేసిన గన్నారపు రాజేందర్ దంపతులు ఆలయంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం తొట్లె వేశారు. దూడకు గణేశ్ అని నామకరణం చేశారు. అనంతరం పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బండారి విశ్వనాథం, పాలెపు సుదర్శన్, మహాజన్ జలంధర్‌గుప్తా, చిటికేశి సుభాష్ పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం..



జడ్పీ చైర్‌పర్సన్‌కు పుష్ప గుచ్ఛం అందిస్తున్న అధికారులు

నిర్మల్‌టౌన్: ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని అన్ని శాఖల్లో పని చేసే ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ శోభాసత్యనారాయణ్ గౌడ్ అన్నారు. మంగళవారం నిర్మల్ డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శుల జిల్లా సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకుడు అజీజ్‌ఖాన్, ఈవోపీఆర్డీ తదితరులు జడ్పీ చైర్‌పర్సన్ శోభాసత్యనారాయణ్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కలిసి పనిచేసిన ఉద్యోగులు ప్రభుత్వ అభివృద్ధిలో కూడా భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్టీ యూనియన్ సనాయకులు గంగాధర్, మోహన్, శేఖర్, కమలాకర్, వనజ, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్‌కు రేపు సినీహీరో ప్రిన్స్ రాక



4 కే రన్ ఫ్లెక్సీ

దస్తురాబాద్ (కడెం) : గ్రామీణ సపోర్టు ఫౌండేషన్, దస్తురాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో గొండుగూడెం నుంచి గురువారం నిర్వహించే 4కే రన్ కార్యక్రమానికి సినీ హీరో ప్రిన్స్, ఎవరెస్ట్ అధిరోహిణి మాలావత్ పూర్ణ హాజరుకానున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు కడారి నరేశ్, ఎస్సై నాగపురి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దస్తురాబాద్ పోలీసులు, గ్రామీణ సపోర్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోమొదటి సారిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ శివలింగయ్య, ట్రైనీ కలెక్టర్ క్రాంతిరెడ్డి, ఎస్పీ విష్ణు ఎస్ వారియర్, జిల్లా విద్యాధికారి ప్రణీత, ఆర్డీవో ప్రసునాంబ, జిల్లా గ్రంధాలయ అధికారి ఎర్రవోతు రాజేందర్ హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతరం దస్తురాబాద్‌లో నూతన గ్రంధాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు.

Find the value of 13_{c_r}?

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత
10th Class MATHS SPECIAL

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \ldots\ldots nc_r x^{x-2}\cdot a^2 + \cdots + n_{c_n}a^2$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r} x^{n-r} a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots + (-1)^r x^r + \ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots + (-1)^r (r+1)x^r \ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots (r+1)x^r + \ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)^{\frac{p}{q}} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots \frac{(-1)^r p(p-q)}{r!}\ldots\frac{(p-(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\infty$

(iii) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots, \infty$

(iv) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots, + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22_{cr} is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13_{cr}

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $n_{c_{\frac{n}{2}}}$]

i.e., $22c = 22_{cr}$

$\frac{22^{11}}{2_1}$

$22c_{11} = 22_{cr}$

$[n_{c_r} = n_{c_s}\ then\ [r = s]]$　$\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 12^6}{2_1\times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)^{\frac{-2}{3}} = 2^{\frac{-2}{3}}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-1}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

∴ $\left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3},\frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7}-2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7}-2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{l_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-r}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_0 + 2C_1 + 4C_2 + 8C_3 + \ldots + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_0 + C_1x + C_2x^2 + \ldots + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_1 2 + C_2 2^2 + \ldots\ldots + C_n 2^n$

∴ $C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots + 2nC_n = 3^n$



7) If $(1+x+x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots + a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots + a_{2n}x^{2n}$ ………….. (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots + a_{2n\to}\ldots\ldots\ldots$ (2)

Put $x = -1$ in equation (1) we get

$1 = a_0 - a_1 - a_3 + \ldots + a_{2n}\ldots\ldots$ (3)

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots + a_{2n})$

∴ $a_0 + a_2 + \cdots + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when 2^{2013} is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503}\cdot 2$

$= (17-1)^n\cdot 2$ where n = 503

$= ({}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1} 17 - 1)\cdot 2$

$= 2[{}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1} 17^1) - 2$

$= 17[2({}^nC_0\cdot 17^{n-1} - {}^nC_1 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1} 17)] - 2$

= 17q - 2 where q is integer

= 17q - 17 + 17 - 2 = 17 (q - 1) + 15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{C_r}. Now the coefficient of $(2r+4)^{th}$ term $21\,C_{2r}+3$. Now the coefficient of $(3r+4)^{th}$ term $21\,C_{3r}+3$ given coefficient are casual

→ ${}^{21}C_{22} = 21\,C_{3r} + 3$

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^3} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots, \ldots\ldots\infty$

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \to x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots (1+x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1-\frac{2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\to 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\to 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\to 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \to x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1-\frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$　Now squaring on both sides

$\to (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \to 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\to x^2 + 2x = \frac{5}{3} - 1 \to x^2 + 2x = \frac{2}{3}$

$\to 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\to x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-D}{q}}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_r + a_3 = {}^nC_{r+1}, a_4 = C_{r+2}$

LHS $= \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S $= \frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nC_{r+1}}{{}^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2[nd] and 4[th] terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r a^{n-r} x^r$

2[nd] term = $T_2 = T_{1+1} = {}^nC_1 a^{(n-1)} x^x = 240$ ….(1)

3[rd] term = $T_3 = T_{2+1} = {}^nC_2 (a)^{n-2} (x)^2 = 720$ ….(2)

4[th] term = $T_4 = T_{3+1} = {}^nC_3 (a)^{n-3} (x)^3 = 1080$ ….(3)

Now $\frac{(ii)}{(i)} \to \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\to \frac{n-1}{2}\times a^{-1}\times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{x}{a}\right) = 3$

$\to \frac{x}{a} = \frac{6}{n-1}\ldots(iv).\ \frac{{}^nC_r}{{}^nC_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3}\times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right]\times\left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)}\ldots\ldots(v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{3}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2}\ldots(vi)$

Substitute x values in equally (i)

$S_{c_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$　$\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r[th] , (r+1)[th] and (r+2)[rd] term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers


పూజ చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి
- ఖాందేవ్ ఆలయ అభివృద్ధి కృషి
- సంప్రదాయబద్ధంగా పూజలు
- రెండు కిలోల నువ్వుల నూనె తాగిన ఆడబిడ్డ మడావి అనవంతుబాయి

ఆదివాసీల సంస్కృతి భావితరాలకు అందించాలి

నార్నూర్ :

ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, రాబోవు జాతర నాటికి ఆలయాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేస్తానని ఆసిఫాబాద్ నియోజక వర్గ శాసన సభ్యురాలు కోవలక్ష్మి అన్నారు. నార్నూర్‌లోని ఖాందేవ్ ఆలయంలో మంగళవారం నిర్వహించిన నువ్వుల నూనె తాగే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. తొడసం వంశీయులు డోలు వాయిధ్యాలతో సంప్రదాయబద్ధంగా ఆమె కు ఘన స్వాగతం పలికారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా సేకరించిన నువ్వుల నూనెను నైవేధ్యంగా ఖాందేవ్‌కు సమర్పించారు. ఖైరదట్వా గ్రామాని కి చెందిన తొడసం వంశం ఆడపడుచు మాడవి అనవంతుబాయి రెండు కిలోల నువ్వుల నూనె తాగింది. నూనె తాగడం వంశ పారపర్యంగా వస్తున్న ఆనవాయితీ అని తొడసం వంశీయుల పీఠాధిపతి ఖమ్ము పటేల్ తెలిపారు. తమ ఆడపడుచు నువ్వుల నూనెను సేవించడంతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని నమ్మకమని తెలిపారు. నూతన వస్త్రాలు అందజేసి ఆడబిడ్డను సన్మానించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన


ఆడపడుచులకు కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే


నువ్వుల నూనె తాగుతున్న తొడసం వంశీయుల ఆడపడుచు మాడవి అనవంతుబాయి

సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మి మాట్లాడుతూ.. ఆదివాసీలు తమ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఖాందేవ్, జంగుబాయి దేవస్థానాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఆలయంలో అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పన కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనవంతుబాయికి నూతన వస్త్రాలను కానుకగా సమర్పించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం ఎమ్మెల్యే ఆడబిడ్డలకు స్వాగత ద్వారం వద్ద కానుకలు సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ గోవింద్ నాయక్, ఉట్నూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో శివ్‌లాల్, ఎంపీటీసీ ఆడే సురేశ్, సర్పంచులు తొడసం నాగోరావువ్, బానోత్ గజానంద్‌నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ యూర్వేత రూప్‌దేవ్, డైరెక్టర్ ఆడె దత్త, కో–ఆప్షన్ సభ్యుడు ముంతాజ్, తుడుం దె బ్బ జిల్లా ఉపాధ్యాక్షుడు మెస్రం శేఖర్, తుడుం దె బ్బ గౌరవాధ్యక్షుడు మడావి మాన్కు, ఆలయ క మిటీ చెర్మన్ మెస్రం నానాజీ, సోనే రావు, టీఆర్ఎస్ పా ర్టీ నాయకులు హన్మంతు రావు, చంద్రశేఖర్, స య్యద్ ఖాసీం, నాగోరావు, గోపాల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

స్ఫూర్తి వనిత సావిత్రిబాయి పూలే

- మొదటి మహిళా ఉపాధ్యాయు రాలిగా ఖ్యాతి
- మహిళల చదువు కోసం విశేష కృషి
- అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి
- నేడు సావిత్రిబాయి జయంతి

సంఘ సంస్కర్తగా, ఉపాధ్యాయినిగా, రచయితగా, నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన స్ఫూర్తి వనిత సావిత్రిబాయి పూలే. పిన్నవయస్సులోనే జ్యోతిరావు పూలేతో వివాహమైంది. భర్త ప్రోత్సాహంతో అనేక సంస్కరణలకు నాంది పలికారు. మహిళలకు చదువు ప్రాముఖ్యతను తెలిపి వారిని చైతన్యవంతులను చేయడంలో ప్రధాన భూమిక పోషించారు. భర్తతో కలిసి 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. వితంతువు పునర్వివాహాల కోసం నడుంబిగించారు. నేడు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం.

- నిర్మల్ డెస్క్

సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో ఖండోజి – లక్ష్మీబాయి దంపతులకు జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. తన 9వ ఏటనే 12 సంవత్సరాల జ్యోతీరావు పూలేతో 1840లో వివాహమైంది. ఈ దంపతులకు పిల్లలు లేరు. కానీ వారు యశ్వంత్‌రావు అనే బ్రాహ్మణ వితంతువు కుమారుడుని దత్తత తీసుకున్నారు.

భర్త ప్రోత్సాహంతో ముందుకు

తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలు అయింది. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరించిన రోజుల్లో ఆమె ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆదిపత్య వర్గాలను ధిక్కరించారు. 1848 మే 12న బహుజనులకు మొదటి పాఠశాలను ప్రారంభించారు. పాఠాలు బోధించి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచిపోయారు. ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి. కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారు. పాఠశాలలు ప్రారంభించినప్పుడు ఆమె వయస్సు 18 ఏళ్లు మాత్రమే. మొత్తం వారి జీవితంలో 52 పాఠశాలలు స్థాపించారు. ఈ క్రమంలో ఆధిపత్య కులాల వారి నుంచి అనేక దాడులను, అవమానాలను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో 1849లో పూలే దంపతులను బహిష్కరించారు.

స్త్రీల అభ్యున్నతికి కృషి

స్త్రీలను చైతన్యవంతం చేయడానికి 1851 జనవరి 14న మహిళా సేవా మండలిని స్థాపించారు. 1852 మార్చిలో బేతాళపేట పూణే దళితుల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. ఈ పాఠశాలకు తొలి ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు చేపట్టారు. 1853 జనవరి 23న అనాథ శరణాలయం స్థాపన చేసి 1873 వరకు 66 మంది శిశువులను రక్షించారు. తన భర్తతో కలిసి 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. వితంతువు పునర్వివాహాల కోసం అసమాన బ్రాహ్మ నిజ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారు. 1868 నుంచి సావిత్రబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870, 1896లో దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు పూలే దంపతులు చేసిన కృషి అనన్య సామాన్యం. కరువు బారిన పడిన కుటుంబాలలోని అనాథ బాలలను



2000 మందిని అక్కున చేర్చుకున్నారు.

రచనలు స్ఫూర్తిదాయకం

సావిత్రిబాయిపూలే కేవలం సంఘ సంస్కర్తగానే కాకుండా రచయిత్రిగా ఒక వేగుచుక్కగా నిలిచారు. 1854లో కావ్యపూలే అనే కవితా సంపుటిని ప్రచురించారు. 1891లో పావన కాశీ రత్నాకర్ కవితా సంపుటిని వెలువరించారు. ఆమె ఉపన్యాసాల్లో కొన్ని 1892 లో పుస్తక పూరూపంలో వచ్చాయి.

చివరి దశలో

జ్యోతీరావుపూలే 1890 నవంబర్ 28న మరణించడంతో సావిత్రిబాయి అంతులేని దుఃఖ సాగరంలో మునిగిపోయారు. ఈ దుఃఖంలో నుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పు పెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపారు. దేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన. ప్లేగు వ్యాధి సోకిన మాంగ్ లాంటి దళిత కులానికి చెందిన దళిత చిన్న పిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడింది. చివరికి ఆ ప్లేగు వ్యాధి సోకి 1897 మార్చి 10న మరణించారు.

ఉమ్మడి జిల్లాతో అనుబంధం

సావిత్రిబాయి పూలే జన్మించింది మహారాష్ట్రలో అయినా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బోధన్ నాందేడ్ కొండల్ వాడి ప్రాంతంలో ఉన్నారు. బోధన్ ప్రాంతం మున్నూరు కాపులు వీరికి చుట్టాలు. ఆదిలాబాద్ చుట్టు పక్కల ప్రాంతాల్లోనూ ఉన్నారు. కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రం, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సావిత్రిబాయి పూలే పేరున పాఠశాలలు ఈ ఏడు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

కరెంటు సంబురం

- అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుక
- 24 గంటల విద్యుత్తు సరఫరా
- ఆనందంలో రైతన్నలు


వరిపొలానికి నీరందిస్తున్న విద్యుత్ మోటార్

నిర్మల్, నమస్తే తెలంగాణ/ లక్ష్మణచాంద/ ఖానాపూర్:

వ్యవసాయానికి నింరంతర విద్యుత్ అందిస్తూ రైతన్నకు చేయుతనందించడానికి ప్రభుత్వం మరో ముందడుగు వేసింది.ఈ సంవత్సరం నూతన సంవత్సర కానుక మొదటిరోజే రైతులకు నిరంతర విద్యుత్ ఫలాన్ని అందించింది. ప్రభుత్వం అందిస్తున్న నిరంతర విద్యుత్‌పట్ల రైతులు సర్వత్రాహర్షం వ్యక్తంచేస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా 10 వేల వరకు విద్యుత్ పంపులతో సాగుచేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల విద్యుత్ సరఫరాతో రైతుల ఇక్కట్లకు చరమగీతం పాడినట్లయ్యింది.తెలంగాణ స్వరాష్ట్రంగా సిద్ధించడంతో రైతుల విద్యుత్ కష్టాలు తీరుస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చడంపై రైతులు సంబురపడుతున్నారు.గతంలోని కష్టాలను గుర్తుచేసుకొని తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని తలుచుకుని రైతులు మురిసిపోతున్నారు. ఆంధ్ర పాలకుల పాలనలో వేలాపాలలేని కరెంటుకు తోడు రాత్రిపూట అందిస్తున్న కరెంటుతో చాలమంది రైతులు విషసర్పాల బారిన పడి మరణించారు.చాలా మంది ఒంటరి స్త్రీలు రాత్రివేళలో తమ పొలానికి నీరందించక బీడుభూములుగా మార్చుకున్నారు. రైతుల కష్టాలను స్వయంగా చూసిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కష్టాలు తీర్చడం కోసం రాత్రింబవళ్లు అహర్నిశలు కృషిచేసి రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నారు. దీంతో రైతుల ఇక్కట్లు తీరనున్నాయి.ప్రభుత్వం వానాకాలం సీజన్ పంట వేసినప్పటి నుంచే రబీపంటకు 24 గంటల విద్యుత్ అందిస్తామని ప్రకటించడంతో రైతులు సాగుకు ముందుగానే సిద్ధమయ్యారు.24 గంటల విద్యుత్ అందుతుందని భావించిన రైతులు ముందుగానే వరినార్లు వేశారు.అలాగే మక్కపంట,ఆవపంటలను విస్తృతంగా సాగుచేస్తున్నారు.ప్రభుత్వం అందిస్తున్న నిరంతర విద్యుత్‌తో ఎక్కడా ఒక్క పంటచేనుకూడా ఎండిపోయే అవకాశం లేకుండా పోయింది.

రైతులు జాగ్రత్తపడకుంటే ఇబ్బందే

ప్రభుత్వం వ్యవసాయానికి అందిస్తున్న నిరంతర విద్యుత్‌తో రైతులకు ఎంతో మేలు జరిగినప్పటికీ రైతులు జాగ్రత్తలు తీసుకోనట్లయితే భవిష్యత్తులో భూగర్భ జలాలతో తగ్గిపోయి తీవ్ర ఇబ్బంది ఎదుర్కొనే అవకాశం ఉంది.ఇప్పటికే భూగర్భ జలాలు పడిపోతున్న తరుణంలో రైతులు 24 గంటలు విద్యుత్ మోటర్‌ను ఆన్‌లో ఉంచితే భూగర్భ జలాలు పూర్తిగా అడగంటే అవకాశం ఉంది.రైతులు తమకు అవసరమైనప్పుడే విద్యుత్ పంపులను నడిపి తరువాత ఆఫ్‌చేయాల్సిన అవసరం ఎంతైనాఉంది. ఇప్పటికే విద్యుత్ శాఖ అధికారులు ఆటోమేటిక్ స్టార్టర్లను రైతులతో తొలగిస్తున్నప్పటికీ, వారే స్వచ్ఛందంగా తమ మోటార్లను ఆఫ్‌చేసుకోవలసిన అవసరం ఎంతైనాఉంది.


పంటకు పగటి పూట నీరుపెట్టేందుకు వెళుతున్న రైతు


పంపుసెట్టు ద్వారా నీరు పారుతున్న దృశ్యం


తర్లపాడులో వరి నాటుకు పొలాన్ని సిద్ధం చేస్తున్న రైతు

ఎంతో సంతోషంగా ఉంది



రైతులకు రాష్ట్ర ప్రభుత్వం జనవరి ఒకటి నుంచి ఉచిత కరెంటు సరఫరా చేస్తుండడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది. పాత తర్లాపాడులో నాకు వ్యవసాయ భూమి ఉంది. కరెంటు మోటారు కూడా ఉంది. గతంలో అడ్డగోలు కరెంటు సరఫరాతో ఎన్నో ఇబ్బందులు పడ్డాం. రాత్రి పూట పంటకు నీరుపెట్టుకోమంటే ప్రాణాల మీదికి వచ్చేది. ఇప్పుడు సీఎం కేసీఆర్ ఆలోచన విధానం మేరకు 24 గంటల నిరంతర విద్యుత్‌తో అన్నదాతల కష్టాలు తొలగిపోయినట్లే. రైతులు కూడా ఆరుగాలం కష్టపడి బంగారు పంటలు పండించినప్పుడే బంగారు తెలంగాణ సాధ్యం అవుతుంది.

- బొంత చిన్న బాపు, రైతు, తర్లాపాడు

ప్రభుత్వ మేలును మరువలేం



ప్రభుత్వం వ్యవసాయానికి అందిస్తున్న నిరంతర విద్యుత్‌తో రైతులకు అందిస్తున్న సహాయాన్ని మాటల్లో చెప్పలేం.రాత్రి పగలనక పంటచేనులకు నీరందించడానికి వెళ్లే వాళ్లం. చాలా మంది రైతులు పాముల కాటుకు,విద్యుత్‌షాక్‌లకు గురయ్యేవారు.ఇప్పుడా పరిస్థితిలేదు.నిరంతర విద్యుత్‌తో పగటి సమయంలోనే పంటచేనులకు నీరందిస్తాం.ప్రభుత్వం రైతులకు ఇంతపెద్ద సహాయం అందిస్తుందని ఊహించలేదు.ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతులు ఎప్పటికీ రుణపడి ఉంటారు.

-డాబ లస్మన్న, రైతు,పీచర, లక్ష్మణచాంద మండలం.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



రైతులకు ఇక్కట్లు లేకుండా నిరంతర విద్యుత్ అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు.ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారం రైతులకు విద్యుత్ అందిస్తున్నారు. ఏ రైతు రాత్రి సమయంలో నీరందించడానికి వెళ్లే అవసరం లేకుండాపోయింది. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం రైతులకు అందించని సహాయాన్ని ముఖ్యమంత్రి రైతులకు అందిస్తున్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి కలకాలం రాష్ట్రాన్ని పాలించాలి.

- పెంట ముత్యం, రైతు, పొట్టపెల్లి(కె)

నిరంతర విద్యుత్ ఘనత కేసీఆర్‌దే


వ్యవసాయానికి నిరంతర విద్యుత్‌తో సంబరాలు చేసుకుంటున్న రైతులు, టీఆర్‌ఎస్ నాయకులు

- రైతులకు మంచిరోజులు వచ్చాయి
- టీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి తూము రాజేశ్వర్
- పార్డి(బీ)లో రైతులతో కలిసి సంబురాలు

కుభీర్ : నూతన సంవత్సరం నుంచి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కిందని టీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి తూము రాజేశ్వర్ కీర్తించారు. మండలంలోని పార్డి(బీ) గ్రామంలో మంగళవారం రైతులు, రైతు కూలీలు, టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి నిరంతర విద్యుత్ సరఫరాపై సంబురాలు చేసుకున్నారు. రైతులు నాయకులకు స్వీట్లు తినిపించారు. కేసీఆర్ జిందాబాద్, రైతు బాంధవుడు కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాల కరెంటు కష్టాలకు చరమగీతం పాడి తెలంగాణలోని రూ.23 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు జనవరి 1వ తేదీ నుంచి నిరంతర విద్యుత్‌ను అందించడం రాష్ట్ర ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ చీకటిమయం అవుతుందని ఆరోపణలు చేసిన ప్రతిపక్షాలు ఇప్పుడే మంటారని ప్రశ్నించారు. రాన్ను రోజుల్లో రైతులకు పెట్టుబడులు భారం కాకూడదనే ఎకరాకు రూ.4వేలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచి నాగుల మల్లన్న, టీఆర్‌ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు యఖీనొద్దీన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేశ్, రైతు నాయకుడు చిమ్మన్ పోశెట్టి, బెల్లాల గంగయ్య, మిలింద్, పహల్వాన్ రాజారాం, పెర్క పండరి, అమ్జద్, ముత్త్యం తదితరులు పాల్గొన్నారు.

17. సర్కారియా కమిషన్
- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వ ర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాల పునపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం
- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి
- నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వా యం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.


20. నీతి ఆయోగం
- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూ లన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?




ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం
- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు
- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?
- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమై నదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాం గం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?
- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు
- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి-మార్చి - బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్-డిసెంబర్ - శీతాకాల సమావేశాలు
  3) జూలై-ఆగస్టు - వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్
- స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం
- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజే స్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం
- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్ద రిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు
- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.
  2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్
- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచే స్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబ డతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL
Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?
- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టి వేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు
- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పని చేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?
  1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
  2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
  3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు
- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమై నది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?
- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమి స్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సల హాను పాటిస్తారు.

2. గవర్నర్ విచక్షణాధికారాలు?
  1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
  2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
  3) శాసనసభను రద్దుచేయడం
  4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ
- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసనసభా అధికారాలు ఏవేనా రెండు రాయండి.
  1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయి దా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
  2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామి నేట్ చేస్తాడు.

5. ముఖ్యమంత్రి
- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
  1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
  3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?
- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్ఠంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?
- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
  3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
  4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్
- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు
- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్ర ప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
  2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హ తలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?
  1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
  2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
  3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
  4) 1/12వ వంతు పట్టభద్రులు
  5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?
- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబి తాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధి కారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి. ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతిత పాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా
- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబి తాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధి కారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా
- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు
- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరిం చారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.

గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం



గుండంపల్లిలో మాట్లాడుతున్న దేవేందర్‌రెడ్డి



చంద్రాపూర్‌లో పాల్గొన్న గ్రామస్తులు



కుసీ గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు

దిలావర్‌పూర్: అందరం కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దామని నిర్మల్ మార్కెట్ మిటీ ఛైర్మన్ కొమ్ముల దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం గుండంపల్లిలో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచుల అధ్యక్షతన ఈ గ్రామ సభలను నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ నిధుల వివరాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో సర్పంచులు మోర సురేఖ, స్వామి, లింబాదేవి, స్వామిగౌడ్, నంద అనిల్, వసుంధర్, పీరాజీపటేల్, వినోద్, విఠల్, ఏఈవో కె.లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, కిరణ్, శేఖర్, కారోబార్లు రాజరెడ్డి, ప్రవీణ్, లక్ష్మణ్, రాజు, సంతోష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ సభలు

లక్ష్మణచాంద: మండలంలోని కనకాపూర్, చంద్రాపూర్(రాచాపూర్)లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం జరిగేలా చూడాలని తీర్మానించారు. అభివృద్ధి పనులపై చర్చించారు. కనకాపూర్‌లో 14 వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రెండు లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణపనులకు గ్రామ సర్పంచి మేలక రాజేందర్‌యాదవ్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చినపోతన్న, పీఏసీఎస్ డైరెక్టర్లు నరేశ్‌రెడ్డి, సింగం పెద్ద సాయన్న, పంచాయితీ కార్యదర్శి అనసూయ, వీడీసీ సభ్యులు, కనకాపూర్ సర్పంచ్ మేకల రాజేందర్‌యాదవ్, చంద్రాపూర్ సర్పంచి వినోద, పంచాయితీ కార్యదర్శులు అనసూయ, గోవర్ధన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుస్లీలో..

నర్సాపూర్ (జి): కుస్లీలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. పారిశుధ్య సమస్యలు, ఈజీఎస్‌లో చేయాల్సిన పనులపై చర్చించుకున్నారు. సర్పంచ్ నార్వడి శివాజీ, ఎంపీటీసీ భూమన్న, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి కిరణ్, అనిల్, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.



కనకాపూర్‌లో సీసీరోడ్డు పనులకు నాయకుల భూమి పూజ

ఆసరా పింఛన్ల కోసం క్యూ..



పోస్ట్ ఆఫీస్ వద్ద పింఛన్ల కోసం క్యూ కట్టిన మహిళలు

దిలావర్‌పూర్: ఆసరా పింఛన్ల కోసం మహిళలు వృద్ధులు వితంతువులు, వికలాంగులు ఉదయం 8 గంటలకు దిలావర్‌పూర్ పోస్ట్ ఆఫీస్ వద్దకు చేరుకున్నారు. దిలావర్‌పూర్, మాడెగాం లోలం గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో అసరా కోసం తరలివచ్చారు. ఒకేసారి అందరూ రావడంతో పెద్ద క్యూ ఏర్పడింది. దీంతో వృద్ధులు పింఛన్లు తీసుకోవడానికి గంటల తరబడి నిరీక్షించారు.

కలెక్టర్ కార్యాలయంలో రైతుల వినతి

నిర్మల్ టౌన్: నిర్మల్ మండలంలోని కౌట్ల (బి)లో దళిత బస్తీ కింద భూములు ఇవ్వాలని కోరుతూ గ్రామానికి చెందిన దళితులు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. దళిత బస్తీ కింద భూములను కేటాయించాలని అధికారి కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాధితులు నర్సయ్య, రాజవ్వ, భోజన్న, లక్ష్మి, గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల అధ్యక్షురాలు గుజ్జారి కౌసల్య, జడ్పీటీసీ అడ్వాల పద్మతో కలిసి పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శకులంతల, సర్పంచ్ బిట్లింగ్ నారాయణ, టీఆర్‌ఎస్ నాయకులు గుజ్జారి గణేశ్, అడ్వాల రమేశ్, ఎంపీటీసీ లక్కల గంగయ్య, మండల విద్యాధికారి మాజిద్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి చింతామోహన్, రాష్ట్ర సభ్యులు రమేశ్‌రెడ్డి, అరవింద్ కుమార్, నర్సయ్య, ప్రసాద్, మండల బాధ్యులు కొప్పుల లక్ష్మణ్, పరమేశ్వర్, మన్మథ్‌రెడ్డి, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి

దిలావర్‌పూర్ : చదువుతో పాటు విద్యార్థులు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగాం అధికారి శ్రీ విద్య అన్నారు. మంగళవారం దిలావర్‌పూర్ కళశాలలో ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరం ప్రారంభించారు. కాల్వ గ్రామంలో వారం రోజుల పాటు నిర్వహిస్తారని ఆమె చెప్పారు. కార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్ అలెగ్జాండర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

సోన్: నిర్మల్ మండలం వెంకటాపూర్‌లో ఆరు రోజుల నుంచి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరం నిర్వహిస్తున్నారు. మంగళవారం ప్రాథమిక పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్త్రీ వైద్య నిపుణురాలు స్వర్ణారెడ్డి, డాక్టర్ దీపిక, ఇంద్రనీల్ పాల్గొని గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామంలో మొత్తం 104 కుటుంబాల్లో ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు నిర్మించుకున్న వారి కుటుంబాలు, ఆహారభద్రతా కార్డులు, ఆధార్‌కార్డులు, సొంత ఇల్లు ఉన్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నట్లు విద్యార్థులు వివరించారు. కార్యక్రమంలో లెక్చరర్లు అంజలి, రాధ, రమేశ్, భోజన్న, రజిత, నవీన్, సాయన్న, రాజేశ్ ఉన్నారు.



వైద్య శిబిరం నిర్వహిస్తున్న డాక్టర్ సువర్ణ

కడ్తాల్ అయ్యప్ప ఆలయంలో పడిపూజ



పడి పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

సోన్: మండలంలోని కడ్తాల్ అయ్యప్ప ఆలయంలో మంగళవారం గురుస్వామి నర్సారెడ్డి ఆధ్వర్యంలో రమేశ్ పడిపూజ నిర్వహించారు. కార్యక్రమానికి పాకాల రాంచందర్, నవయుగమూర్తి, ప్రభాకర్‌రెడ్డి, రాజుల సత్యం, సింగపురం రాజన్న, వెంకటేశ్, గంగారెడ్డి, శ్రీనివాస్, కూన ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

హరిహర క్షేత్రంలో అభిషేకం

నిర్మల్‌కల్చరల్: జిల్లా కేంద్రంలోని గణపతి సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్తలు అల్లోల మురళీధర్‌రెడి-వినోదమ్మ సౌజన్యంతో ఆలయ గురుస్వామి చెనిగారపు చిన్నయ్య ఆధ్వర్యంలో ఆలయ పూజారులు అభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కోశాధికారి వేణుగోపాల్‌రెడ్డి, గురుస్వాములు మూర్తి, మురళి, శంకర్, రాము, సతీశ్‌రెడ్డి, పురుషోత్తం, నర్సయ్య తదితరులున్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతం

నిర్మల్ కల్చరల్: జిల్లా కేంద్రంలోని గండిరామన్న దత్తసాయి ఆలయంలో పుష్యమాస పౌర్ణమి సందర్భంగా ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను సాయిదీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్రతాలను చేపట్టారు. కార్యక్రమంలో ముక్క విశ్వనాథ్, రేఖావినోద్, సరిత, వెంకట్‌రమణ, లావణ్య, నర్సయ్య, జుట్టు కిరణ్మయి, అశోక్, పూజారులు అనురాగ్‌శర్మ, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇమామ్‌లకు గౌరవ వేతనం అందజేత

నిర్మల్ కల్చరల్: అంజుమన్ ఫలాహే మిల్లత్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉన్న మసీద్ ఇమామ్‌లకు మంగళవారం రూ. 2000 గౌరవ వేతనాన్ని అందించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాసిం మాట్లాడుతూ ఐదు గ్రామాల్లోని ఐదు మసీదు ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇవ్వవడంతో పాటు పేద కుటుంబంలో మరణించిన వారికి, ఆనాథ శవాలకు అంతిమ సంస్కారం జరిపిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లియాకత్ అలీ, సయ్యద్ బషీరొద్దీన్, అజిజుల్లాఖాన్, సయ్యద్ ఆసీఫ్ అలీ తదితరులున్నారు.

ఓటే వజ్రాయుధం

నిర్మల్‌కల్చరల్: ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధమని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల విద్యాలయ ప్రిన్సిపాల్ నంద కుమార్, సంస్కృత భాషా ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు బి. వెంకట్ అన్నారు. మంగళవారం ఎన్నికలు, ఓటు హక్కు అనే అంశంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి నమూనా ఎన్నికలను నిర్వహించారు. విజేతలను ప్రకటించి ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్, గీతారాణి, ఓదేలు, బ్యూలా, సంతోష్, గణేశ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో నూతన సంవత్సర వేడుకలు



పొన్కల్ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు



వాణి పాఠశాలలో ...

లక్ష్మణచాంద: మండలంలోని కళాశాలలు, పాఠశాల్లో మంగళవారం నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎస్‌వీజీ డిగ్రీ, సహకార జూనియర్ కళాశాలల, వాణి పాఠశాల, ఉన్నతపాఠశాల, ప్రాథమిక పాఠశాల, ద్రోణ, రెడ్‌సన్ తదితర పాఠశాల్లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఎస్‌వీజీ కళాశాల ప్రిన్సిపాల్ గంగారాం, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, వేణుగోపాల్, గంగాధర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

నిర్మల్‌కల్చరల్: జిల్లా కేంద్రంలోని ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు సామాజిక సేవకుడైన డాక్టర్ కృష్ణంరాజు శిరీష దంపతులు కుమార్తె చిన్నారి శ్రీనిఖ ఐదో జన్మదిన వేడుకలను ఆనాథ పిల్లలు, వృద్ధుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆశ్రమానికి సున్నం వేయించి చలిలో వణుకుతున్న వృద్ధులకు ఐదు శాలువాలు, పది కుర్చీలు, ఆనాథ పిల్లలకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం భోజనం పెట్టారు. కార్యక్రమంలో కావేరి ఫౌండేషన్ ఛైర్మన్ అప్పాల గణేశ్‌చక్రవర్తి, డాక్టర్ రామకృష్ణ, ఆశ్రమ నిర్వాహకులు నందిని, సుధాకర్, లింగన్న, రాజేశ్వర్ ఉన్నారు.

బీసీ యూత్ ఆధ్వర్యంలో...

బీసీ జిల్లా కన్వీనర్ కృష్ణంరాజు కుమార్తె శ్రీనిఖ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బీసీ యూత్ ఆధ్వర్యంలో చింతకుంట వాడ ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. బీసీ యూత్ అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్, జీవన్, ఊషన్న, గంగాధర్, చిన్నన్న, హెచ్‌ఎం పావని తదితరులున్నారు.



అనాథశ్రమంలో జన్మదిన వేడుకలను జరుపుకొంటున్న చిన్నారి శ్రీనిఖ

పాలకవర్గ సభ్యులకు సన్మానం



పాలక వర్గ సభ్యులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

బాసర : బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ పాలక వర్గ సభ్యులుగా బాల లక్ష్మి, పెద్ద కొండ్రు సుధాకర్‌రెడ్డిలను మంగళవారం 1992-93 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మద్దికుంట బాల్‌రాజ్‌గౌడ్, మైశేకర్ శ్రీకాంత్, సావంత్ సాయినాథ్, గాదే గణేశ్, మేకల నాగరాజు, గణేశ్, గంగాధర్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మైశేకర్ సాయిలుకు...



మైశేకర్ సాయిలును సన్మానిస్తున్న దృశ్యం

లోకేశ్వరం : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బాసర ఆలయ పాలక వర్గ సభ్యుడు, ఎస్సీ ఫర్ ఎస్సీ రైట్స్ వ్యవస్థాపకుడు మైశేకర్ సాయిలుకు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పీఏసీఎస్ చైర్మన్ చిన్నారావు, ఎంపీడీవో మోహన్‌రెడ్డి, సర్పంచులు కుంట రాజేశ్వర్, దడిగే రాజేశ్వర్, ఎంపీటీసీ దత్తురాం, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దిగంబర్, నాయకులు నగరం నారాయణ్‌రెడ్డి, మెండే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

కుభీర్: మండలంలోని ధార్‌కుభీర్ గ్రామానికి చెందిన ఈర్నా ఇటీవల ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స పొంది ఇంటి వద్ద కోలుకుంటున్న అతడిని మంగళవారం అనసూయ పవార్ ట్రస్ట్ చైర్మన్ రామారావు పటేల్ పరామర్శించారు. గాయాల పాలైన ఈర్నాను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట పి.విజయ్‌కుమార్, బందెల శంకర్, చిన్నసాయి తదితరులున్నారు.

విద్యార్థులకు శిక్షణ



యోగా ఆసనాలు చేస్తున్న విద్యార్థులు

భైంసారూరల్ : మండలంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం యోగా, కరాటే శిక్షణ ఇచ్చారు. కరాటే మాస్టర్ సాయికృష్ణ, యోగా మాస్టర్ అబ్దుల్ మతీన్ విద్యార్థులకు ఆసనాలు, ప్రదర్శనలపై అవగాహన కల్పించారు. ప్రతి రోజు యోగా చేయడంతో ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాయాదేవి, ఉపాధ్యాయులు సలీం, విద్యార్థులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ పునరుద్ధరణకు సర్కారు సానుకూలం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసారూరల్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇబ్బందిగా మారిన సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దేగాం గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి ముందున్నారన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల స్నేహ పూర్వక ప్రభుత్వంగా అందరి మన్ననలు పొందుతోందన్నారు. 2018 నూతన సంవత్సరంలో పెండింగ్ సమస్యలను పరిష్కరించడానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. సీపీఎస్ రద్దు కోసం శాసన సభలో మాట్లాడుతానని చెప్పారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు బీవీ రమణరావు మాట్లాడుతూ.. సర్వీస్ రూల్స్‌ను రాష్ట్రపతితో ఆమోదింపజేసినందుకు, పండింట్, పీఈటీల అప్‌గ్రేడేషన్ జీవోలు ఇచ్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వీటి అమలు కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వీస్ రూల్స్‌పై హైకోర్టులో ఉన్న స్టేటస్‌కోను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకొని వచ్చే వేసవి సెలవుల్లో బదిలీలు, ఉద్యోగోన్నతుల ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గజ్జరాం, సయ్యద్ అన్సార్, మల్లన్న, అహద్, రాష్ట్ర కార్యదర్శులు గంగా మోహన్, సాహెబ్‌రావు, పోతన్న, ఆరీఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, బల్స గజ్జారాం, గోపాల్, మల్లారెడ్డి, ముఖీం, శ్రీనివాసరావు, లక్ష్మీకాంత్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

లోకేశ్వరం : మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను ఎంఈవో రవీందర్‌రెడ్డి ఆవిష్కరించారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రాజారాం, ప్రధాన కార్యదర్శి సదానందం, రాష్ట్ర కార్యదర్శులు సురేశ్‌రావు, దేవేందర్, సుభాష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వందశాతం పన్నులు వసూలు చేయాలి



పెద్దూర్ గ్రామసభలో పాల్గొన్న పాలకవర్గ సిబ్బంది

కడెం : ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుతున్న సందర్భంగా గ్రామాల్లో ఇంటి పన్నులు, ఇతర పన్నుల వసూలు వేగవంతం చేయాలని ఈవోపీఆర్డీ శ్రీలత ఆదేశించారు. మండలంలోని పెద్దూర్, అంబారిపేట గ్రామాల్లో మంగళవారం పాలకవర్గ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఇంటి పన్నులు వందశాతం చెల్లించేలా కృషి చేయాలని, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు సర్పంచుల సహకారంతో పన్నులు వసూలు చేపట్టాలని అన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, వాటి ఉపయోగాలు, ఇంకుడు గుంతల నిర్మాణాలు జరిగేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పనులు చేసుకునేలా ప్రజలకు వివరిస్తూ, వారిని ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో పెద్దూర్ గ్రామ సర్పంచి చిట్యాల చిన్నయ్య, ఎంపీటీసీ జాడి గంగాధర్, అంబారిపేట ఎంపీటీసీ ఎం.తిరుపతి, ఉపసర్పంచ్ భుచ్చన్న, పంచాయతీ కార్యదర్శి రాములు, గ్రామస్తులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వైకుంఠధామం పనులు ప్రారంభం



వైకుంఠధామం పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ వనిత

భైంసారూరల్: మండలంలోని మహాగాం గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించే వైకుంఠధామం పనులను మంగళవారం ఎంపీపీ నంగి వనిత రాజేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి చిన్నన్న, ఎంపీడీవో సాయిరాం, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్లు అందించాలని వినతి

కుంటాల : మండలంలోని చాక్‌పెల్లి పంచాయతీలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా మూడు నెలలుగా ఆసరా పింఛన్లు అందడం లేదని గ్రామస్తులు మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. పోస్టల్ అధికారితో పింఛన్లు నెల నెలా పంపిణీ చేయాల్సి ఉండగా.. మూడు నెలలుగా తమకు పింఛన్లు పంపిణీ చేయడం లేదని, ఈ నెలలో తీసుకోకపోతే రద్దయిపోయే ప్రమాదం ఉందని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న పోస్టల్ అధికారిపై చర్యలు తీసుకొని చాక్‌పెల్లి గ్రామ పంచాయతీకి ఆసరా పింఛన్లను వెంటనే అందజేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. చాక్‌పెల్లి పంచాయతీలోని అన్ని గ్రామాల లబ్ధిదారులకు పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో హామీ ఇచ్చారు.

దళితులపై దాడులను అరికట్టాలి



మాట్లాడుతున్న దళిత నాయకులు

కుంటాల : రోజురోజుకు దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే అరికట్టాలని అంబేద్కర్ దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కుంటాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహారాష్ట్రలోని పుణె సమీపంలో ఉన్న కోరేగాంలో దళితులపై జరిగిన బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండించారు. దాడిలో ఆస్తి, ప్రాణ నష్టం తీవ్రంగా సంభవించినట్లు వారు తెలిపారు. దాడికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దేశ వ్యాప్తంగా ప్రత్యేక చట్టం తీసుకురావాలని అన్నారు. దళిత సంఘాల నాయకులు బొడ్డు లక్ష్మణ్, మగ్గిడి దిగంబర్, గంగాధర్, లింగన్న, దిగంబర్, రాజు, రమేశ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యాలను సాధించాలి



పుస్తకాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే మిరాజ్

భైంసా, నమస్తే తెలంగాణ : విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఎంఐఎం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి, నాంపెల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని రెయిన్‌బో పాఠశాలలో విద్యార్థులకు ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, అందివచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే విద్యార్థులకు చదువుకోవడానికి స్కాలర్‌షిప్ కింద నిధులు మంజూరు చేస్తుందన్నారు. ముస్లిం యువత వేరే దేశాల్లో చదువుకుంటారని, రూ.5లక్షల రుణ సహాయం అందించనుందన్నారు. ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల భర్తీకి 900 పోస్టులు ఉన్నాయని, వాటిని త్వరలో ప్రభుత్వం భర్తీ చేయనుందని పేర్కొన్నారు. 31 జిల్లాల్లో ఉర్దూ క్లస్టర్లను ఏర్పాటు చేసి కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల్లో ఒక్కొక్కరి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐఆర్‌ఎస్, ఐపీఎస్ లాంటి పరీక్షలు కూడా ఉర్దూలో రాయడానికి అనుమతి వచ్చిందని చెప్పారు. అనంతరం సుమారు 500 మంది విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, కోఆప్షన్ మెంబర్ అమీర్, ఇంతియాజ్, ఎంఐఎం నాయకులు ఇద్రీజ్, బాబా తదితరులున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే

ముథోల్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ముథోల్ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ముథోల్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఉత్తమమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. కళాశాలలో ఎంపీసీ, సీఈసీ ఉర్దూ, తెలుగు మీడియం కోర్సులు మంజూరు చేస్తే విద్యార్థులు మరింత పెరిగే అవకాశాలున్నాయని ప్రిన్సిపాల్ కైసార్ పాష ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తప్పనిసరిగా కోర్సులను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఉర్దూ కళాశాలలో ఏడు గురు గెస్ట్ లెక్చరర్ల పోస్టులను భర్తీచేసినట్లు గుర్తు చేశారు. ఎమ్మెల్యేను గెస్ట్ అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముథోల్ సర్పంచి అనిల్, జడ్పీటీసీ లక్ష్మీనర్సాగౌడ్, భైంసా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అఫ్రోజ్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ విజయభారతి, సర్పంచి విఠల్, నాయకులు అజీజ్, సాయిబాబా, మగ్దుమ్, అధ్యాపకులు గంగాధర్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు గల్ఫ్ సమస్యలపై వినతి



గవర్నర్‌కు సమస్యను వివరిస్తున్న గల్ఫ్ సంఘ నాయకులు

నిర్మల్‌టౌన్ : పట్టణానికి చెందిన గల్ఫ్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సాయేందర్ మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌ను కలిసి ఎన్ఆర్ఐ పాలసీని అమలు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. గల్ఫ్ దేశంలో మోసపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నుకలిశారు. నాయకులు నర్సింహనాయుడు, గల్ఫ్ బాధితులున్నారు.

కలెక్టర్, జేసీకి అభినందనల వెల్లువ





కలెక్టర్ ప్రశాంతికి పుష్పగుచ్ఛం అందిస్తున్న టీఎన్జీవో ఉద్యోగులు, జేసీ శివలింగయ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

నిర్మల్‌టౌన్ : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో టీఎన్జీవో అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు మంగళ వారం కలెక్టర్ ప్రశాంతి, జేసీ శివలింగయ్యకు పుష్పగుచ్ఛాలు అందించి 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి ఉద్యోగులందరూ సహకరించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు పరిపాలనాధికారి కిరణ్మయి ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ, డీఎస్‌వో,అధికారులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అశోక్, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రవీణ్, కరీం, ప్రవీణ్, నదీప్, గంగాధర్, నజీం, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

జేసీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

నిర్మల్ కల్చరల్ : టీఆర్ఎస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పాకాల రాంచందర్ మంగళవారం జేసీ శివలింగయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాకాల రాంచందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పార్టీ ఆధ్వర్యంలో ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

పార్టీ పటిష్ఠతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు రమాదేవి

భైంసా, నమస్తే తెలంగాణ : భారతీయ జనతా పార్టీ పటిష్ఠతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి అన్నారు. పట్టణంలోని తన నివాసంలో మంగళవారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే నెలలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తెలంగాణ పర్యటనకు రానున్నారని, అందుకే అన్ని కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా అసెంబ్లీ కన్వీనర్, రాష్ట్ర కన్వీనర్‌లను ఎన్నుకోనున్నట్లు తెలిపారు. అలాగే భైంసా పట్టణానికి 5 కిలోమీటర్ల లోపు ఉన్న గ్రామాలను మున్సిపాల్టీలో విలీనం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ భైంసాలో మాత్రం అలాంటి కొనసాగడం లేదన్నారు. ముథోల్‌ను మున్సిపాల్టీగా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అసెంబ్లీ కన్వీనర్‌గా అంతగిరి రాజన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా బడిగం గంగా శేఖర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా కోశాధికారి నిజాం వేణుగోపాల్, పట్టణ అధ్యక్షుడు గాలి రవికుమార్, స్వచ్ఛభారత్ అధ్యక్షుడు బాలాజీ సూత్రావే, పోశెట్టి, సంతోష్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఎన్నిక

కుభీర్: మండలకేంద్రం కుభీర్‌కు చెందిన బోడిగం గంగాశేఖర్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు మంగళవారం భైంసా పట్టణంలో ఆపార్టీ పదాధికారుల సమావేశంలో ఈ నియామకాలను చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు గంగాశేఖర్‌ను సత్కరించారు. కుభీర్ మండలాధ్యక్షుడు పోశెట్టి, టౌన్ అధ్యక్షుడు మల్లేశ్, ప్యాట గంగాధర్, ఉస్మాన్ తదితరులు అభినందించారు.

విద్యోత్సవ్ కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులు





హాజరైన విద్యార్థులు, అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్ వినిత శిభి

దస్తురాబాద్ (కడెం) : దస్తురాబాద్‌లోని కేరళ స్కూల్ విద్యార్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన విద్యోత్సవ్‌లో ప్రతిభ చాటారు. తెలంగాణ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ సొసైటీ 2017-18 ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ కార్యక్రమానికి పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థులు హాజరయ్యారు. అక్కడ నిర్వహించిన పోటీల్లో పలువురు బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వినిత శిభి మంగళవారం తెలిపారు. మ్యూజికల్ చైర్‌లో ఎస్ వైష్ణవ్ ప్రథమ బహుమతి,వంద మీటర్ల రన్నింగ్‌లో బి.సిద్ధార్థ్‌నాయక్, ఎస్.శివాని మూడు, నాలుగో స్థానా ల్లో నిలిచారు. జూనియర్ హ్యాండ్‌రైటింగ్ విభాగంలో కె.రిషిక తృతీయ, షాట్‌పుట్‌లో ఎస్.వర్ష, అక్షిత తృ తీయ, 200 మీటర్ల రన్నింగ్‌లో గౌతమి తృతీయ, 150 మీటర్ల రన్నింగ్‌లో ఎం.ప్రణయ్ తృతీయ బహుమతులు సాధించినట్లు చెప్పారు. విద్యార్థులకు పార్టిఫికెట్, బహుమతులను హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి అందించినట్లు వెల్లడించారు. విద్యార్థులను పాఠశాల సిబ్బంది, పోషకులు అభినందించారు.

ఎస్సైకి ఘన సన్మానం


ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు

లోకేశ్వరం : లోకేశ్వరం మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై మధుసుమన్‌ను మంగళవారం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ సంఘ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మున్నూరుకాపు సంఘం నాయకులు అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం తాలూకా అధ్యక్షుడు దడిగే భోజన్న, సంజీవ్, సాయన్న, సంజు, సురేశ్, శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న ఉద్యోగులు

నిర్మల్‌టౌన్ : దేశంలోనే 24 గంటల కరెంట్‌ను అందించిన విద్యుత్తు ఉద్యోగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక ఇంక్రిమెంట్‌ను ప్రకటించి విద్యుత్ ఉద్యోగులపై మరింత బాధ్యతను పెంచారని రాష్ట్ర విద్యుత్తు కార్మిక సంఘం రీజినల్ అధ్యక్షుడు ఆర్.ప్రభుదాస్, రహీంపాషా అన్నారు. మంగళవారం స్థానిక విద్యుత్తు శాఖ కార్యాలయంలో కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు తొలగించి నాణ్యమైన 24 గంటల కరెంట్‌ను అందించేందుకు సీఎం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఉద్యోగులందరికీ సీఎం కేసీఆర్ ఇంక్రిమెంట్లు ప్రకటించడం ఎంతో సంతోషకరమన్నారు. దేశ చరిత్రలోనే సీఎం నిర్ణయం స్ఫూర్తి దాయకమన్నారు. కార్యక్రమంలో స్వామిదాస్, అన్సర్ హైమద్, శేషారావు, కృపాలన్, శ్రీధర్, రసీద్, నజీర్ ఉల్లాక్, నారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ నిధుల వివరాలు తెలుపండి

- నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.కె. జోషి
- వీసీలో పాల్గొన్న కలెక్టర్ ప్రశాంతి, జేసీ



హాజరైన కలెక్టర్, జేసీ, అధికారులు, వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న నీటి పారుదల శాఖ ముఖ్యకార్యదర్శి

నిర్మల్‌టౌన్ : భూసేకరణకు కావాల్సిన నిధుల వివరాలను వెంటనే తెలుపాలని నీటి పారుదల ముఖ్యకార్యదర్శి ఎస్కే జోషి జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రశాంతి, జేసీ శివలింగయ్యతో పాటు నీటి పారుదల శాఖాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యకార్యదర్శి మాట్లాడుతూ జిల్లాల వారీగా నిధులు, ఖర్చు, మిగిలిన వాటిని ఇంకా కావాల్సిన నిధుల వివరాలపై సమీక్ష నిర్వహించారు. ఫార్మాట్ ప్రొఫార్మా-1 ద్వారా జిల్లాకు మంజూరైన నిధులు, ప్రొఫార్మా-2లో ప్రాజెక్టు వారీగా నివేధిక 3లో యుటిలైజేషన్ సర్టిఫికెట్లను బుధవారం సాయంత్రంలోగా అప్‌డేట్ చేసి పంపాలని ఆదేశించారు. జిల్లాకు ప్రాజెక్టు వారీగా కేటాయించిన నిధుల నుంచి ఎంతవరకు ఖర్చు చేశారో అడిగారు. భూసేకరణ వివరాలను కూడా మార్చి 31లోపు చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టాలన్నారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో 27 ప్యాకేజీ కింద 862 ఎకరాలు భూమికి రూ. 77.60 కోట్లు, 28ప్యాకేజీ కింద 340 ఎకరాలకు రూ.31 కోట్లు, సదర్‌మట్ ప్రాజెక్టు కింద 754 ఎకరాలకు రూ. 59.5 కోట్లతో మొత్తం 168కోట్ల నిధులను భూసేకరణ కోసం ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ఈ వీడి యో కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ శాఖ కార్యదర్శి వికాస్‌రాజ్, శ్రీధర్‌దేశ్‌పాండే, చీఫ్ ఇంజినీర్ మురళీధర్‌రావు, ట్రైనీ కలెక్టర్ క్రాంతిరెడ్డి ఎస్సీ శ్రీనివాస్‌రెడ్డి, రామారావు, వెంకటేశ్వర్లు, ఆర్డీవో ప్రసూనాంబ, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల పనితీరు భేష్


కలెక్టర్‌ను కలిసిన తహసీల్దార్లు

నిర్మల్‌టౌన్ : భూ రికార్డుల ప్రక్షాళనలో జిల్లాలోని రెవెన్యూ అధికారులు కష్టపడి పని చేయడంతో లక్ష్యాన్ని చేరుకున్నట్లు కలెక్టర్ ఎం. ప్రశాంతి అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా తహసీల్దార్ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లాలో భూ రికార్డుల ప్రక్షాళనలో 97శాతం పూర్తయిందని, మిగతాది సకాలంలో పూర్తి చేసి అర్హులైన రైతులకు 1బీ పట్టాలను అందించాలని ఆదేశించారు. అనంతరం 2018 డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. భైంసా ఆర్డీవో రాజు, తహసీల్దార్లు శంకర్,నర్సయ్య, నరేందర్, రమణ, శివప్రసాద్, నారాయణ, దత్తు, పాల్గొన్నారు.

2018లో మోడల్ జిల్లాగా తీర్చిదిద్దుదాం


జేసీ శివలింగయ్యకు కేక్ అందజేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

నిర్మల్‌టౌన్ : జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో పరిశుభ్రత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ ఎం. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2018 నూతన సంవత్సర వేడుకల్లో జేసీ శివలింగయ్యతో పాటు అధికారులు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసిన కలెక్టర్ అధికారులందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అనగానే ఎంతో నిర్మాణాత్మకమైందని ఆ దిశగా జిల్లా కేంద్రాన్ని క్లీన్ పట్టణంగా మార్చేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖాధికారులు ఆయా శాఖ పరిధిలో వార్డులను దత్తత చేసుకొని చెత్త నివారణ ప్రాంతాలుగా ప్రకటించేందుకు కృషి చేయాలని తెలిపారు. అన్ని శాఖాధికారులు 2018-19 టార్గెట్‌ను దృష్టిలో పెట్టుకొని లక్ష్యం మేరకు అభివృద్ధి సాధించాలన్నారు. ఇందు కోసం అన్ని శాఖలు నెలవారీ సమీక్షలు నిర్వహించుకొని లోటు పాట్లను గుర్తించాలన్నారు. తప్పుడు సమాచారం ఇస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు జిల్లా అధికారులు కృషి చేయాలని సూచించారు. అలాంటి అర్జీలు వచ్చినా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో స్థానిక వనరులను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. పత్రికల్లో వచ్చిన వార్తలపై స్పందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు సూర్యారావు, మహేందర్‌రెడ్డి, అమ్రేశ్‌కుమార్, విజయ్‌కుమార్, సురేశ్, జలపతినాయక్, విజయలక్ష్మి, శ్రీనివాస్, ప్రణీత, జనార్దన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.